విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 01 నవంబరు 2025 8 పేజీలు

కార్మిక హక్కుల కోసం రాజీలేని పోరు

ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవంలో వక్తల ఉద్ఘాటన

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కార్మిక హక్కుల కోసం ఐక్య ఉద్యమాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలు నిర్వహించడానికి కార్మికవర్గం యావత్తు సంసిద్ధంగా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీ యూసీ జిల్లా ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి, ఏఐ టీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వెలుగూరి రాధా కృష్ణమూర్తి, హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన్న ఆంజనేయులు స్పష్టం చేశారు. ఏఐ టీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని గుంటూరు నగరంలోని నగర ముఠా కార్మిక సంఘ కార్యాలయం రేగుల రాఘవయ్య భవనం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జెండాను రాధాకృష్ణ మూర్తి, సీపీఐ జెండాను కోట మాల్యాద్రి ఆవిష్కరించారు. అలాగే జీవీ కృష్ణారావు విగ్రహానికి చల్లా చిన్న ఆంజనేయులు పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులను, 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా తయారుచేసి బడా పారిశ్రామికవేత్తల కోసం పార్లమెంట్ ఆమో దానికి పెట్టడం జరిగిందని, కార్మిక సంఘాలు ఐక్య ఉద్యమాల ద్వారా ఆ చట్టాలను వ్యతిరేకిం చాయని తెలిపారు. పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రాయితీ కల్పిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుంద న్నారు. కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ఈ ప్రభు త్వాలకు ప్రజా ఉద్యమాల ద్వారా తగిన గుణ పాఠం చెప్పాలన్నారు. అలాగే

మిగతా 2 లో

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్యకు ఘనసత్కారం

విశాలాంధ్ర-నందిగామ: నూతనంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై మొదటి సారి నందిగామ విచ్చేసిన గుజ్జుల ఈశ్వరయ్యకు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరుచూరి రాజేంద్ర బాబు నేతృత్వంలో సీపీఐ నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, కట్టా చామంతి, విశాలాంధ్ర నందిగామ రిపోర్టర్ ఘంటా వీరభద్రరావు తదితరుల ఆధ్వర్యంలో దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు.

పోలీసు శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి: ఏఐవైఎఫ్ 3లో

బ్రిటిష్ వారిపై పోరాడిన

ఘనత ఏఐటీయూసీదే..

జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు

విశాలాంధ్ర-నరసరావుపేట: కార్మికుల హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేస్తున్న ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని పల్నాడు జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. పట్టణంలోని కార్యాలయంలో సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా కాసా రాంబాబు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిన ఘనత ఏఐటీయూసీదని, కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న కార్మిక సంఘం 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహించటం గర్వకారణం అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తుందని అన్నారు. కార్మిక సంఘాలు కేంద్ర కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా

మిగతా 2 లో

కార్మిక వ్యతిరేక విధానాలపై

పోరాటాలకు సిద్ధం కావాలి

- అదానీ, అంబానీలకు ఏన్డీయే ప్రభుత్వం కీలుబొమ్మ
- ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవంలో జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలపై పోరాటాలకు కార్మికులు పునరంకితం కావాలని సిపిఐ నగర కార్యాదర్శి జి.కోటేశ్వరరావు ఆకాంక్షించారు. ఏఐటీయూసీ 106 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో హనుమాన్ పేట, దాసరి భవన్ వద్ద ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కె.ఆర్.అంజనేయులు అధ్యక్షతన శుక్రవారం ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం జరిగింది. తొలుత ఏఐటీయూసీ సీనియర్ నాయకులు, రిక్షా బాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు మన్యం సుబ్బయ్య పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు ముందుగా శుభాబినందనాలు తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే దేశంలో మెట్టమొదటిగా ఏర్పడిన కార్మిక సంఘం ఏఐటీయూసీ అని, ఆనాడు బ్రిటిషు ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మారుస్తూ రోజుకి 18 గంటల పనివిధానంపై పోరు జరిపి 8 గంటల పని విధానం తీసుకువచ్చిన ఘనచరిత్ర కల్గిన ఏకైక సంఘమన్నారు. అనంతరం అనేక రంగాలలో కార్మిక హక్కుల పరిరక్షణకై నిరంతరం పోరాటాలు చేయడం ద్వారా కార్మిక హక్కులనే కాకుండా అనేక ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు కృషి చేసిన చరిత్ర ఉందన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని

మిగతా 2 లో

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలి

తెనాలి బహిరంగ సభలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

విశాలాంధ్ర-తెనాలి : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పేరుతో ప్రైవేట్, కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పే ఆలోచనను ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రవ్యాప్త బస్సు జాతా ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు జరుగుతున్న సందర్భంగా పదోవ రోజు గుంటూరు జిల్లా తెనాలిలో జరిగిన బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలరాజు, నాసర్‌జీ, సహాయ కార్యదర్శులు కుల్లాయిస్వామి, ఫణీంద్ర, నాగభూషణ్, ఉపాధ్యక్షులు బాల నవ్యశ్రీ, కోశాధికారి రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం 107, 108 జీఓలు తీసుకువస్తే నానా

మిగతా 2 లో

మాదకద్రవ్యాల నియంత్రణకు

ఉక్కు పాదం మోపుదాం: కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు ఉక్కు పాదం మోపుదామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నియంత్రణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా ఆవిష్కృతం చేయాలన్నారు. జిల్లాలో గట్టి నిఘా ఉండాలని అన్నారు. రవాణా వ్యవస్థపైన, విద్యా సంస్థలుపైన నిఘా ఉండాలని చెప్పారు. అన్ని పాఠశాలలు, కళాశాలలలో ఈగల్ క్లబ్ లు ఏర్పాటు చేయాలని, ఒక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, అదనపు పోలీసు సూపరింటెండెంట్ రామకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

కార్మిక హక్కుల కోసం రాజీలేని పోరు

ఏ రాష్ట్రంలో అమలు చేయని చట్టాలను మన రాష్ట్రంలో అమలు చేస్తామని పని గంటల పెంపు విధానాన్ని రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం దుర్మార్గమన్నారు. నరేంద్ర మోదీ మెప్పు కోసం చంద్రబాబు చేస్తున్న పనులకు కార్మికవర్గ ఆగ్రహానికి బలికాక తప్పదని హెచ్చరించారు. కార్మిక హక్కులను పరిరక్షించడం కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఐక్య ఉద్యమాలు, సమరశీల పోరాటాలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర గౌరవాధ్యక్షులు జి.సురేష్ బాబు, నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, నగర ముఠా కార్మిక సంఘం నాయకులు పోనుగోటి వెంకటరెడ్డి, ఎస్సీ కొండయ్య, బోయపాటి శ్రీకాంత్, రేగుల రాఘవ, కొత్త నాని, రేగుల నవీన్, రామినేని శ్రీనివాసరావు, తోక శ్రీనివాసరావు, పప్పుల రోసి రెడ్డి, మల్లెబోయిన పిచ్చయ్య, కొండ, కొంగలి కోటయ్య, గోవాద సాంబయ్య, కొట్ల మరియదాసు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

ఎన్డీయే ప్రభుత్వం అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ శక్తుల చేతిలో కీలుబొమ్మగా వారి సేవలో తరిస్తూ కార్మికులను వారికీ బానిసలుగా మార్చేందుకు అనేక పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్లు రూపొందించి అందించిన 4 లేబర్ కోడ్ లను అమలు చేయడానికి ప్రయతిస్తుండటం సిగ్గు చేటు అని, దొడ్డి దారిన కేంద్రం ప్రభుత్వం వారి 4 లేబర్ కోడ్‌లకు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వాలతో కార్మిక చట్టాల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. దీనికి అనుకూలంగానే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో కార్మికుల పని గంటలను పొడిగిస్తూ ఇటీవల జారీచేసిన ఉత్తర్వులు, అలాగే రాష్ట్రంలో అనేక ఉద్యమా లతో, బలిదానాలతో తెచ్చుకున్న విశాఖ ఉక్కు ప్రవేటీకరణను ఈ రాష్ట్ర ప్రభుత్వం స్వాగతించడం ఇందుకు నిదర్శనం అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై నేడు కార్మికులు మరింత పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని అటువంటి ఉద్యమాలకు భారత కమ్యూనిస్టు పార్టీ, విజయవాడ నగర సమితి తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వియ్యపు నాగేశ్వరరావు, మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అసుల రంగనాయకులు నగర అధ్యక్ష,కార్యాదర్శులు చలం, బుద్దే రాజా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జేమ్స్, తుపాకుల ప్రతాప్, పోర్టర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి.రాంబాబు, కోశాధికారి వాసు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యాదర్శులు బెవర శ్రీనివాసరావు, చీర్ల రామస్వామి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సీహెచ్. వి.రమణ, శ్రీను, ముఠా కార్మిక సంఘ అధ్యక్ష,కార్యాదర్శులు నాగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చొప్ప శ్రీరామ చంద్రమూర్తి, ముఠా నాయకులు బత్తుల తిరుపతయ్య, కాకి శ్రీను, వెంకటేశ్వర్ల రెడ్డి, హ్యాకర్స్ యూనియన్ నాయకులు సీహెచ్.ఎల్.వి.మారుతీ, మెక్కాలి కృష్ణ, మల్లేశ్వరి, శంకర్, ఎస్.కె .షబ్బీర్ , మానం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్, నగర కార్యదర్శి ఎస్.కె. నజీర్ విప్లవ గీతాలు ఆలపించి కార్మికులలో ఉత్సాహాన్ని నింపారు

బ్రిటీష్‌వారిపై పోరాడిన ఘనత ఏఐటీయూసీదే

కార్యదర్శి చక్రవారం సత్యనారాయణ రాజు, రోడ్డ అంజిరెడ్డి అంజిరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ కె చిన్న జాను సైదా, శ్రీను తదితరులు మాట్లాడారు. ఉప్పలపాటి రంగయ్య అధ్యక్షతన వహించగా ఏఐటీయూసీ నాయకులు చిట్యాల శ్రీనివాసరెడ్డి, జంగా అంకమ్మరావు,అరుణ్ చంద్రపాల్, ఈశ్వర్ రెడ్డి, అంజిరెడ్డి, నరసింహ, వెంకయ్య, పెద్దబ్బాయి, దీనమ్మ, కొండమ్మ పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రవేటీకరణ విరమించుకోవాలి

గగ్గోలు పెట్టి యువగళం పాదయాత్రలో ఆ జీఓలను రద్దు చేస్తాం. పేద విద్యార్థులకు వైద్య విద్యను ఉచితంగా అందజేస్తామని హామీ ఇచ్చిన నారా లోకేష్ నేడు వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన విద్యార్థుల మరణాలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుకున్న విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ రూ.6400 కోట్లు బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు గతంలో 4,500 పాఠశాలలు మూతపడ్డాయి. వాటిని వెంటనే పునఃప్రారంభించాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీఓ నెంబర్ 77 రద్దు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏఐఎస్ఎఫ్ కార్యవర్గ సభ్యులు పాశం వెంకటేష్, గుంటూరు జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు గుండ శివ, సీపీఐ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, ఎస్ఎఫ్ఐ యూ రాష్ట్ర నాయకులు కనపర్తి బనహర్, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు మద్దినేని కిరణ్ బాబు, నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ నాయకులు కె.యశ్వంత్, చెన్నూరి తేజ, రవి, కోట్లు, రమేష్, అభి, సుమన్, చరణ్ పాల్గొన్నారు.

సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ చరిత్ర ఏఐటీయూసీది

జంగాల అజయ్ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ చరిత్ర ఏఐటీయూసీది అని ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జంగాల అజయ్ కుమార్ పేర్కొన్నారు. 106వ ఏఐటియూసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి వద్ద ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ది గుంటూరు నగర ఆటో డ్రైవర్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జెండాను జంగాల ఆవిష్కరించారు. వర్ధిల్లాలి ఏఐటీయూసీ.. వర్ధిల్లాలి ఆటో కార్మికుల ఐక్యత.. వర్ధిల్లాలి కార్మికుల పోరాటాలు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం జంగాల మాట్లాడుతూ నిజమైన కార్మిక హక్కుల సాధనకు, శ్రమజీవుల గౌరవ పరిరక్షణకు, సమాన హక్కుల భారత నిర్మాణానికి అంకితభావంతో నడిచిన పోరాట ప్రయాణం ఏఐటియుసిదని అన్నారు. స్వాతంత్ర్య పోరాటం నాటి నుంచి నేటి గ్లోబలైజేషన్, ప్రైవేటీకరణ సవాళ్ల వరకూ, ప్రతి దశలో కూలీలతో, కార్మికులతో కలిసి నడిచి, వారి స్వరాన్ని ప్రభుత్వాల ముందు గట్టిగా వినిపించిన ప్రజాశక్తి ఏఐటియుసి అని, దేశ నిర్మాణంలో కార్మికుల పాత్రను గుర్తింపు తెచ్చి, కనీస వేతనం, కార్మిక భద్రతా చట్టాలు, పెన్షన్, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి అనేక హక్కులను చరిత్ర పుటల్లో పదిలం చేసిందన్నారు. ఉద్యోగ భద్రత, మహిళా కార్మిక హక్కులు, అన్‌ఆర్గనైజ్డ్ వర్కర్స్ సంక్షేమం, వ్యవసాయ కూలీల సమస్యలు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు న్యాయం వంటి అనేక సమస్యలపై ఏఐటియుసి నిరంతర పోరాటం కొనసాగించిందని, వీధుల్లోనూ, పార్లమెంటు ముందు పార్లమెంటు లోపల కూడా ఏఐటియుసి స్వరం శక్తివంతంగా మార్మోగిందని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్య సంరక్షణ, శ్రామికుల ఆగ్రహరహిత సమాజ నిర్మాణం, సామాజిక న్యాయ సాధనలో ఏఐటియుసి పోరాటం తరతరాలకు స్ఫూర్తి అని కొనియాడారు. భవిష్యత్తు శ్రామిక ఉద్యమాలకు మార్గదర్శకంగా నిలిచే ఈ చరిత్ర, భారత కార్మిక వర్గం గర్వకారణంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి మంగ శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడ హనుమంతరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

వీరోచిత పోరాటాల చరిత్ర ఏఐటీయూసీది

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుంటూరు జిజిహెచ్ ప్రాంగణంలో ఉన్న ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రాంగణం నందు ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్ ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై ఏఐటీయూసీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆకిటి అరుణ్ కుమార్ మాట్లాడుతూ బ్రిటీష్ వారి కాలంలో కార్మికులను బానిసలుగా మార్చి వెట్టి చాకిరి చేయించుకున్న సందర్భంలో ఏఐటీయూసీ ఆవిర్భవించిందన్నారు. ఏఐటీయూసీ ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు కూడా కార్మికుల, ఉద్యోగుల హక్కుల కోసం కోసం ఏఐటిసి వీరోచిత పోరాటాలు చేసిందని కొనియాడారు. కార్మికులకు రావాల్సిన హక్కుల కోసం భవిష్యత్తులో అందరూ కలిసికట్టుగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ కె. వెంకటేశ్వర్లు, సెక్రటరీ కుమార్ రాజా, జాయింట్ సెక్రెటరీ రేపూడి కోటేశ్వరరావు, ట్రెజరర్ బందారు రాంబాబు, ఉపాధ్యక్షులు పి. రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా వర్ధంతి, పటేల్ జయంతి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ ఆదేశాను సారం భారతదేశపు మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి, భారత ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాలను గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. వీరి చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిళ్ళా సునీల్, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి గద్దం పాల్ విజయ్ కుమార్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కోర్డినేటర్ రాచకొండ జాన్ బాబు, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు యన్నం సుధీర్, రూరల్ మండలం అధ్యక్షులు వాల్మీకి శ్రీనివాస్ రావు, పరిశుద్ధ రావు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంతో నలుగురు జీవితాల్లో వెలుగు

విశాలాంధ్ర-తాడేపల్లి : పెద్ద మనసుతో ఓ కుటుంబం అవయవదానానికి ముందుకు రావడంతో నలుగురు జీవితాల్లో వెలుగులు నిండాయి. కృష్ణాజిల్లా, గుడివాడకు చెందిన సివిల్ ఇంజనీర్ గుడివాడ హరి విజయకుమార్(46) తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం బ్యాంకు పని నిమిత్తం మంగళగిరి వచ్చారు. ఫిట్స్ రావడంతో మంగళగిరిలోని స్థానిక ఆస్పత్రిలో చేర్పించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి బ్రెయిన్లు రక్త స్రావరం ఉందని గుర్తించారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడ మణిపాల్ హాస్పిటల్‌కి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం బ్రెయిన్ డెడ్‌గా గుర్తించారు. విజయ్ కుమార్ భార్య యోగ విష్ణు ప్రియ, కుటుంబ సభ్యులు అంగీకారం మేరకు అవయవదానానికి ముందుకు వచ్చారు. ఆంధ్రప్రదేశ్ జీవన్ దాన్ చైర్మన్ డాక్టర్ కె.రాంబాబు, డైరెక్టర్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో అవయవదానం జరిగింది.

కార్మిక హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతర పోరు: కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కార్మిక హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాటం నిరంతరం కొన సాగుతుందని ఏఐటీ యూసీ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి అన్నారు. మణిపురం 14వ శానిటరీ డివిజన్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జెండాను కోట మాల్యాద్రి ఆవిష్కరించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో కూడా ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని, దేశ నిర్మాణంలో కార్మిక వర్గం చేసిన సేవలు అపారమని తెలిపారు. ప్రస్తుత కాలంలో కార్మికులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన మాల్యాద్రి, కార్మికులకు కనీస వేతనాలు, భద్రత, వైద్య సదుపాయాలు, హౌసింగ్ మరియు పెన్షన్ హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల ఐక్యతతోనే హక్కులు సాధ్యమవుతాయని, సంఘబలం పెంచాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బుజ్జి, ఏసురత్నం, శివ, వీరమ్మ, మరియమ్మ, సామ్రాజ్యం, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే నగర కమిటీ సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఏపీయూడబ్ల్యూజే గుంటూరు నగర కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌హెచ్ఓ సమావేశ మందిరంలో నగర అధ్యక్షుడు కొంగర వెంకయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, రైల్వే రాయితీ పాస్‌లు, హెల్త్ ఇన్సూరెన్స్, ప్రెస్ క్లబ్ ఏర్పాటు, జర్నలిస్టులపై దాడులు నివారణపై చర్చలు తీసుకోవాలని నిర్ణయించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి సభ్యత్వ నమోదు చేపట్టాలని, నవంబర్ 17న జర్నలిజం దినోత్సవం సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించాలని తీర్మానించారు. ప్రతి నెలా నగర కమిటీ సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో కమిటీ హెూదాదారులు కె.తిరుపతి రెడ్డి, కె.వెంకయ్య, బి. వై. రెడ్డి (కార్తీక్), బి.వెంకటేశ్వరరావు, ఏ.వీరభద్రరావు, సుభాని, కె.సుజిబాబు, జి.అప్పారావు, రాం బాస్కర్, రఘునాథ్ రెడ్డి, లూర్థరాజు, సుబ్బారావు, వహీద్, పి. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సర్టిఫికేట్ పోయినది

గుంటూరుజిల్లా, పెదనందిపాడు మండలం, జరుగులవారి పాలెం గ్రామం నివాసి రావులపల్లి అంజయ్య గారి కుమారుడు రావులపల్లి పోతురాజు (సెల్ నెం.: 86395 46693) అను నేను తెలియజేయునది. నా పేరుగల ఇంటర్ మీడియట్ సర్టిఫికేట్ రిజిస్ట్రేషన్ నెం.2226212361 ఒరిజినల్‌ను జరుగులవారి పాలెం నుండి పెదనందిపాడుకు ఆటోలో వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికినయెడల పై చిరునామాలో తెలియ జేయగలరు.

జన్ మన్ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి: కలెక్టర్

విశాలాంధ్ర - నరసరావు పేట: జిల్లాలో చెంచుల నివాస ప్రాంతాల్లో ప్రధాన మంత్రి జన్ మన్ పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలు మూడు నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. జన్ మన్ పథకం కింద 708 ఇళ్లు మంజూరు కాగా 324 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, 384 ఇళ్లు వివిధ దశల్లో పెండింగ్ లో ఉన్నాయని హౌసింగ్ అధికారులు తెలిపారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇళ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పీఎంఏవై గ్రామీణ్ 2.0 సర్వేను నవంబరులోగా పూర్తి చేయాలన్నారు. పీఎం ఆవాస్ అర్బన్, గ్రామీణ్, జన్ మన్ పథకాల కింద వివిధ దశల్లో పెండింగ్ లో ఉన్న 25,057 ఇళ్లకు గాను 5,486 ఇళ్ల నిర్మాణాలు గణతంత్ర దినోత్సవం నాటికిపూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. మూడు పథకాల కింద మొత్తం 50,174 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటివరకూ 25,117 ఇళ్లు నిర్మించామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇంచార్జ్ పీడీ శివలింగం, హౌసింగ్ శాఖ ఈఈ లు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

పేదలను ఆదుకుంటున్న సీఎంఆర్ఎఫ్: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: సీఎం సహాయనిధి పేదల పాలిటి పెన్నిధని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 40 మంది లబ్ధిదారులకు 26 లక్షల 73 వేలు చెక్కులను శుక్రవారం తన కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ పంపిణీ చేశారు. వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు నాయుడు అందించిన నిధులు, తమకు అందేలా కృషిచేసిన జీవీకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

వల్లభాయ్ పటేల్‌కు నివాళి

ఉక్కు మనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వినుకొండ పట్టణంలోని కార్యాలయంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ. ఆయన నాయకత్వ లక్షణాలను, ఆశయాలను స్మరించుకున్నారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా పటేల్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రగ్స్ గంజాయి నిర్మూలనపై తెలుగు యువత భాగస్వామ్యం: సాయికృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కూటమి ప్రభుత్వం పోలీసు శాఖ సమన్వయంతో గత ప్రభుత్వం పెంచి పోషించిన గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాలను అరికట్టడం పైన జరుగుతున్న పోరాటంలో యువతను చైతన్య పరిచేలా పోలీసు శాఖకు తమవంతుగా మత్తుపదార్థాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను యువతకు తెలియజేస్తు తమవంతు సహకారం అందజేస్తామని జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తెలియజేసారు. గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా నూతన ఎస్పి వకుల్ జిందాల్‌ని సాయికృష్ణ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఇటీవల గుంటూరు జిల్లా వ్యాప్తంగా మొంథా తుఫాను సందర్భంగా సాంకేతికత వినియోగంతో ప్రజలను అప్రమత్తం చేయటంతో పాటు అసాంఘిక శక్తులపైన ఉక్కుపాదం మోపటంలో వకుల్ జిందాల్ తనదయిన గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు.

సిబ్బంది సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర-పొన్నూరు : మండలం మన్నవ గ్రామ రైతు సేవ కేంద్రం సిబ్బందిపై ఎంపీడీవో చంద్రశేఖర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సచివాలయంలో నిర్వహించిన సమీక్షలో రైతులకు సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, సమయపాలన పాటిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ బి.బాబురావు పాల్గొన్నారు.

చేతల్లో చూపించడమే నిజమైన సేవ

విశాలాంధ్ర-నూజెండ్ల : మానవతా దృక్పథం అంటే మాటల్లో కాదు, చేతల్లో చూపించడమే నిజమైన సేవ అని నిరూపించారు ముక్కెల్లపాడు గ్రామ సర్పంచ్, గుంటూరు సిటీ డయాగ్నస్టిక్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ సింగంశెట్టి బాల వెంకట ప్రసాద్. ఇటీవల వచ్చిన మొంథా తుఫాన్ ప్రభావంతో ప్రాంతంలోని పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ఇళ్లలో నీరు చేరి, ఉపాధి దెబ్బతిని, జీవనం కష్టాల్లో పడింది. ఈ కష్ట సమయంలో సర్పంచ్ ముందుకొచ్చి 10 బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, ఆహార ప్యాకెట్లు, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాల వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు పక్కన నిలబడటం మన మానవ ధర్మం. తుఫాన్ దెబ్బతో అనేక కుటుంబాలు కష్టాలు ఎదుర్కొంటున్నాయి. ముక్కెల్లపాడు గ్రామం మనందరికీ కుటుంబం లాంటిది, అందుకే నేను నా వంతుగా ఈ చిన్న సహాయం అందిస్తున్నానని అన్నారు. ప్రజలు మళ్లీ నిలబడే వరకు మనం అండగా ఉండాలి. సహాయం చేయడమే కాదు, వారిలో ధైర్యం నింపడం కూడా మన బాధ్యత అని సర్పంచ్ తెలిపారు. ఎంపీటీసీ చంద్ర రామకృష్ణ, మల్లికార్జునరావు, వీఆర్వో జ్యోతి, కూటమి నాయకులు, గ్రామ పంచాయతీ సభ్యులు, యువసేవా సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి: డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: పెదపలకలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తురకపాలెం ఆరోగ్య ఉప కేంద్రంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి అధ్యక్షతన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె వృద్ధులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. మధుమేహం, రక్తపోటు, థైరాయిడ్, కీళ్ల నొప్పులు, గుండె జబ్బులు, పక్షవాతం, ఉబ్బసం, మూత్రపిండ, ప్రొస్టేట్ మరియు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి, నివారణ చర్యలు తెలియజేశారు. మందులు ఉచితంగా అందజేశారు. ప్రతి శుక్రవారం జీజీ హెచ్ నుంచి స్పెషలిస్ట్ డాక్టర్లు తురకపాలెంలో ప్రత్యేక సేవలకు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడీ జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి రత్నశ్రీ, ఏపీ డెమియాలోజిస్ట్ డాక్టర్ వరప్రసాద్, కన్సల్టెంట్ గిరిధర్, తెనాలి ఎన్సిడీ సిబ్బంది అపర్ణ, సత్తార్, శ్రావణి వైద్యాధికారులు పాల్గొన్నారు.

టెట్‌పై స్పష్టతనివ్వండి: ఫ్యాప్టో

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాప్టో ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కలెక్టర్లు, జిల్లా విద్యా అధికారులకు మెమోరాండంలు సమర్పించే కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా ఫ్యాప్టో నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవకు, జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుకకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా చైర్మన్ కె.నరసింహారావు మాట్లాడుతూ గత 30/25 సంవత్సరాల నుంచి బోధనలో ఉన్న ఉపాధ్యాయులు ఇటీవల వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం టెట్(టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) రాయాలని విద్యాశాఖ చెప్పడం భావ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి చట్టపరమైన మార్పులు చేయడం ద్వారా ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని తెలిపారు. ఫ్యాప్టో ఇప్పటికే దీని కోసం చట్టపరమైన చర్యలు ప్రారంభించిందన్నారు. ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థకు వెన్నెముకలు. వారిని నిర్లక్ష్యం చేయడం వలన రాష్ట్ర భవిష్యత్తును ప్రభావితం చేస్తుందన్నారు. ప్రభుత్వం చురుకుగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా సెక్రటరీ జనరల్ కె.వీరాంజనేయులు, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ డీకే సుబ్బారెడ్డి, ఎండీ ఖలీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.కళాధర్, కె.బసవలింగారావు, జిల్లా ఫ్యాప్టో నాయకులు జి.వెంకటేశ్వరావు, దాసు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెదకాకాని మెయిన్ సెంటర్‌లో మాజీ మహిళా ప్రధాని ఇందిరాగాంధీ 41వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జొన్నల వెంకట రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇల్లా కిషోర్, యువజన మండల అధ్యక్షులు నంబూరు సువర్ణ వర్మ, మండల ఉపాధ్యక్షులు పేద రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

తుపాను బాధితులకు సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-దుగ్గిరాల: మొంథా తుఫాన్ నిర్వాసితులకి నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని రెవిన్యూ అధికారులు కూటమి నాయకులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. శుక్రవారం మండల వ్యాప్తంగా ఉన్న 617 మంది నిరాశ్రయులకి సరుకుల్ని రెవెన్యూ అధికారులు ఆయా రేషన్ డీలర్ల నుండి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండలం దుగ్గిరాల, ఈమని గ్రామాల్లో అధికారులు కూటమి నాయకులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో పునరావాస కేంద్రాల్లో ఉన్న 617మంది ప్రజలకి నిత్యవసరాలు ఆయా గ్రామాల్లో అందించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. పంపిణీ కార్యక్రమం ఎంపిపి షేక్ జబిన్, టిడిపి మండల పార్టీ అధ్యక్షురాలు కేసనేని శ్రీఅనిత, యార్డు చైర్మన్ ఉన్నం రూప్నీ రాణి,తహసీల్దార్ ఐ.సునీత, ఎంపిడిఓ ఏ. శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపిడిఓ కె. జవహరలాల్ నెహ్రు, వీఆర్వో అనిల్ వర్మ,కూటమి నాయకులు వెనిగళ్ళ శ్రీకృష్ణప్రసాద్, గూడూరు వెంకటరావు, దేవరపల్లి చంటి పలువురు ఉన్నారు.

పోలీసు శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి వలి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సై నుంచి కానిస్టేబుల్ వరకు 13 కేటగిరీల్లో 11,639 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, హోం శాఖ నివేదిక ఇచ్చినా పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టలేదని అన్నారు. పోలీసు శాఖలో భారీగా ఖాళీలు ఉన్నాయని అధికారులు, సిబ్బంది శాఖను వేధిస్తోందని డీజీపీ స్థాయి అధికారులు ప్రభుత్వానికి లేఖ రాసినా స్పందన కొరవడిందని తెలిపారు. ఎస్సై నుంచి కానిస్టేబుల్ వరకు 13 కేటగిరీల్లో ఖాళీగా ఉన్న పోస్టు లను భర్తీ చేయాల్సి ఉందని అన్నారు. కాగా దీనిపై ప్రభుత్వం ఇంకా స్పందించ లేదు. గత ప్రభుత్వం 411 ఎస్సై పోస్టులకు 2022లో నోటిఫికేషన్ జారీ చేసి రాత పరీక్షలు నిర్వహించి భర్తీ చేసిందని, 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ జారీ చేసి రాత పరీక్ష నిర్వ హించినా పలు న్యాయపరమైన వివాదాలతో పోస్టుల భర్తీకి ఆటంకాలు ఏర్పడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్, రాత పరీక్ష ఆధారంగానే కానిస్టేబుల్ పోస్టులకు ప్రభుత్వం నియామక ఉత్తర్వులు ఇచ్చినది అని అన్నారు. ఎన్నికల సమయంలో యువగళం పాద యాత్రలో మంత్రి నారా లోకేష్ ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేస్తానని హామీ ఇచ్చి ఏడాదిన్నర అవుతున్నా పోలీసు శాఖలో ఖాళీల భర్తీపై ఇంకా దృష్టి సారించకపోవడంతో లక్షలాదిమంది అభ్యర్థులు కోచింగ్ సెంటర్లలో మగ్గిపోతున్నారని, నోటిఫికేషన్ల కోసం పుస్తెలను తాకట్టు పెట్టి శిక్షణ పొందుతున్నారని అన్నారు. అభ్యర్థుల భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం తక్షణమే నోటిఫికేషను విడుదల చేయాలని కోరారు.

CHANGE OF NAME

I, **NELAPATI. AMARA JOYTHI (Old Name), W/o. NELAPATI SURESH,** resident of D.No: 1-16, Edulapalem village, Yanamadala post, Prathipadu mandal Guntur-522019, A.P. I have changed my name as **NELAPATI. AMARA JYOTHI (New Name), W/o. NELAPATI SURESH,** Hereafter my name is known as **NELAPATI. AMARA JYOTHI (New Name), W/o. NELAPATI SURESH.**

కార్మిక ఉద్యమాలకు దిక్సూచి 'ఏఐటీయూసీ'

విశాలాంధ్ర-వినుకొండ: ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం వినుకొండ మునిసిపాలిటీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ పతాకాన్ని ఏఐటీయూసీ సీనియర్ నాయకులు రాయబారం వందనం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో ఆవిర్భవించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడిన ఏకైక కార్మిక సంఘం అన్నారు. ఏఐటీయూసీ బ్రిటిష్ వారిని దేశం నుంచి తరిమికొట్టడంలో కీలకపాత్ర పోషించిందని, దేశం కోసం అనేకమంది ప్రాణ త్యాగాలు, రక్తతర్పణం చేసిందని, 8 గంటల పని దినాలు కార్మికుల చట్టాలు సాధించడంలో అలుపెరుగని పోరాటం చేసిందని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలు నాలుగు లేబర్ కోడ్లుగా విభజించి నేటి కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసిందని సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వాటిని తిప్పి కొట్టాలని బూదాల శ్రీనివాసరావు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కొండ్రముట్ల సుభాని, రాచపూడి ఏసుపాదం, సంపెంగుల అబ్రహం రాజు, పచ్చిగొర్ల ఏసు, కంచర్ల కోటేశ్వరరావు, బాబురావు, కొప్పరపు మల్లిఖార్జున, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరులో: ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పొన్నూరు పట్టణంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. భారత స్వతంత్ర పోరాటంలో ఏఐటీయూసీ కార్మిక వర్గం పాత్ర గణనీయమైనదని ఎందరో కార్మిక వీరులు జైల్లో పాలవటమే కాక తమ రక్తం చిందించారని తద్వారా స్వాతంత్రం, కార్మిక హక్కులు పొందగలిగారని ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు అన్నారు. పొన్నూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఏఐటీయూసీ పతాకావిష్కరణ చేసిన అనంతరం ఆరేటి రామారావు మాట్లాడారు. ఇక్కడ జరిగిన సభకు యూనియన్ అధ్యక్షులు మీనగా సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ పొన్నూరు పట్టణ కార్యదర్శి జంపనీ గోవిందరాజు ప్రసంగించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గుంటూరు జిల్లా కౌన్సిల్ మెంబర్ గుంటూరు ఏడుకొండలు, ఆటో డ్రైవర్ సెట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కూచిపూడి రత్నబాబు నాయకత్వం వహించగా మాజీ అధ్యక్షులు మిక్కిలి బాబురావు కూరాకుల కోటేశ్వరరావు వెంకటేశ్వర్లు, సాంబయ్య, రాంబాబు, ప్రసాదు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘమైన ర్యాలీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బండారు రామారావు, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంకు వద్ద పతాకవిష్కరణ జరిపి సభ నిర్వహించారు. సభలో యూనియన్ అధ్యక్షులు బండారు రామారావు, భరత్, భాష, తిరుపతయ్య, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చిలకలూరిపేట: దేశంలో, రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు అనుభవించే ప్రతి హక్కు ఏఐటీయూసీ కృషి,పోరాట ఫలితమేనని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు చెప్పారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా ఏఐటీయూసీ పతకాన్ని ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు ఆవిష్కరిం చారు. ఈసందర్భంగా బాబురావు మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ పోరాడుతోందని పేర్కొన్నారు. కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర సర్కార్ నాలుగు కోడులుగా విభజించి కార్మికుల సంక్షే మాన్ని యాజమాన్యాలకు, పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెడుతోందని విమర్శించారు. పారిశ్రామిక వేత్తలకు మోదీ సర్కార్ ఊడిగం చేయడం మినహా దేశ ప్రజలకు, కార్మికవర్గానికి చేసింది శూన్యమని అన్నారు. కార్మికులు సమిష్టి ఉద్యమాలు, పోరాటాలతో తమ హక్కులను కాపాడుకోవాలని, నూతన హక్కులు సాధించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ సుభాని, పట్టణ కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు మల్లికార్జున్, ఏలిక శ్రీనివాసరావు, సౌటుపల్లి నాగేశ్వరరావు, కాసా సాంబయ్య, కొమరగిరి చెంచయ్య,నాసర్, శ్రీను నాయక్, రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

తెనాలిలో: చెంచుపేటలోని విద్యుత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి గురుబ్రహ్మం, చెరుకుమల్లి సింగారావు సహా పలువురు నాయకులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. కార్మికుల హక్కుల సాధనకు ఏఐటీయూసీ అలుపెరుగని పోరాటం చేస్తుందని వారు పేర్కొన్నారు. కార్మికులందరూ కలిసి కట్టుగా ఉంటూ సమస్యల పరిష్కారానికి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు పాల్గొన్నారు.

అమరావతిలో: బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమంలో భాగంగా 1920 ఆవిర్భవించిన ఏఐటీయూసీ జాతీయ కార్మిక సంఘం దేశ స్వాతంత్రం కోసం పోరాటంలో ప్రథమ శ్రేణిగా నిలిచి పారిశ్రామిక పెట్టుబడిదారి వర్గానికి వ్యతిరేకంగా కార్మిక హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పరితపిస్తూ మిలిటెంట్ పోరాటాలు చేస్తూ కార్మిక హృదయాలలో స్థిరత్వాన్ని ప్రజల పరుచుకున్న ఏకైక సంఘం కార్మిక సంఘం ఏఐటీయూసీ అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బైరాపట్నం రామకృష్ణ, పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. అమరావతిలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ అనంతరం ప్రసంగించారు. సీపీఐ శాఖ కార్యదర్శి సేలం ముని, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

75 తాళ్లూరులో: స్వాతంత్ర్య పోరాటంలో కార్మికులను మమేకం చేయాలని దృఢ సంకల్పంతో 1920లో అక్టోబర్ 31వ తేదీ నాడు ముంబై నగరంలో ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) కార్మిక సంఘం స్థాపించినట్లు పెదకూరపాడు నియోజకవర్గ ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు, సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని 75 తాళ్లూరు బస్టాండ్ సెంటర్‌లో జెండా ఎగరేసి ఆయన మాట్లాడారు. సిహెచ్ పానయ్య, దొడ్డ రాజు, ఎస్‌కే సుభాని, సెగ్గం వెంకటేశ్వరరావు, డి.వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో: కార్మిక హక్కు ల సాధనలో అగ్రగామిగా ఉన్న ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం మంగళ గిరిలో శుక్రవారం ఘనంగా జరిగింది. సీపీఐ కార్యా లయం, ఎయిమ్స్ హాస్పటల్ గేటు, ఆర్టీసీ బస్టాండ్, ఎన్నారై ఆటో స్టాండ్‌ల వద్ద జండా ఆవిష్కరణలు జరిగాయి. జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గండికోట దుర్గారావు, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణలు ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ ఎయిమ్స్ ఆటో యూనియన్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కంచర్ల రవికుమార్, దారా చంద్రశేఖర్, గూడూరు కిషోర్, ఎస్‌కే గౌస్, రాజశేఖర్, స్వామి, ధూపాటి రాయుడు, ఇర్ల హరిబాబు, ఓసూరి రాజేశ్వరి, గండికోట నాగరాజు, కర్నాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పెదకాకానిలో: ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పెదకాకాని సెంటర్‌లో వల్లిబోయిన (బొట్టు) శ్రీనివాసరావు జెండా ఆవిష్కరణ చేయగా కేతినేని అగస్టీన్ అధ్యక్షత వహించారు. పొన్నూరు నియోజకవర్గ ఏఐటీయూసీ కార్య దర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బుల్ల బాబు రావు, దేవరపల్లి దేవదాస్, పున్నయ్య, గజ్జల శ్రీనివాసరావు, కాంతారావు, టి.ఈశ్వరరావు, నరసింహారెడ్డి, శివ, విజయ్ కుమార్, షేక్ జానీ, మోహన్, బండ్లమూడి శరత్, కొంతాల వెంకటేశ్వరరావు, సతీష్ పాల్గొన్నారు.

పెదకూరపాడులో: కార్మిక చట్టాలను సక్రమంగా అమ లు చేయాలని ఏఐటీయూసీ నాయకులు పటాన్ నాగులు మీరా అన్నారు. మండల కేంద్రమైన పెదకూరపాడులో హమాలీ గౌడౌన్ వద్ద ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ అరుణ పతాకాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగులు మీరా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు తేల ప్రసాదు, సుధాకర్, రతన్ రాజు, ఏడుకొండలు, చిన్ని శేఖర్, యాకోబు, శివ, కోటి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రోసూరులో: కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలని ఏఐటీయూసీ నాయకులు నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన క్రోసూరులో హమాలీ గౌడౌన్ వద్ద ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు శ్రీనివాసరావు, రవి, నరసయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచిన ఏఐటీయూసీ: వెలుగూరి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ఏఐటీయూసీ త్యాగాలతో ముడిపడి ఉందని, అటువంటి ఏఐటీయూసీ 105 సంవత్సరాలుగా ఈ దేశంలో ఉన్న కార్మిక వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచిందని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెలుగు రాధా కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కొత్తపేట మల్లయ్య లింగం భవన్ ఎదుట ఆయన జండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా ఏఐటీయూసీ పోరాటాలు కార్మిక వర్గాలకు ఎన్నో ప్రయోజనాలు చేకూర్చి పెట్టిందన్నారు. కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కు.. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ హక్కు.. కనీస వేతనాలు.. పనిగంటలు ఇలా అనేక చట్టాలు తీసుకురావడంలో ఏఐటీయూసీ కీలకపాత్ర పోషించిందని కొనియాడారు. భారతదేశంలో నేడు ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆనాడు బ్రిటిష్ కాలంలో ఏ పరిస్థితులు అయితే ఉన్నాయో ఆ పరిస్థితుల్లోకి కార్మిక వర్గాలను నెట్టే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. కార్మిక వర్గాల గొంతు నొక్కి ప్రయత్నాలు చేస్తున్నాయని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తెచ్చిందని విమర్శించారు. వెంటనే ఈ కోడ్లను రద్దు చేసి కార్మిక హక్కులను రక్షించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వకుండా ఆపాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలిపివేసి కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ కార్మికుల పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం తుంగలో తొక్కుతూ నూతనంగా 12 గంటలు కార్మికుల చేత పెట్టి చాకిరి చేయించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమవుతున్న ఈ తరుణంలో కార్మికుల హక్కుల కోసం ప్రతి స్థాయిలో పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని హెచ్చరించారు. కార్మిక వర్గం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా హనుమంతరావు, ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి, మంగ శ్రీనివాసరావు, నాయకులు జగన్నాథం, జంగాల చైతన్య, మొహిద్దిన్ పీరా పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-ఏ కొండూరు: ఎండనగా వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో మొంథా తుఫాన్ వల్ల జిల్లాలో వేలాది ఎకరాల వరి, మిర్చి, పసుపు, మొక్కజొన్న, ప్రత్తి, బొప్పాయి, పంటలు ఈదురు గాలులకు పడిపోయి అపార నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వెంటనే పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ ప్రభుత్వానికివిజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలంలో గురువారం రేపూడి గొల్లమండల కంభం పాడు కోడూరు మారేపల్లి తదితర గ్రామాలలో నీట ముని గిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఏ కొండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ వేలాది రూపాయలతో కౌలుకు భూములు తీసుకుని పంట సాగు చేస్తే తుఫాను రూపంలో తూడ్చి పెట్టుకుపోయిందని రేపూడి గ్రామానికి చెందిన నరేడ్ల వెంకటకృష్ణారెడ్డి కన్నీటి పర్యంతం అయ్యాడని డేవిడ్ తెలిపారు. గొల్ల మండల గ్రామానికి చెందిన కౌలు రైతు పాలకొల్లు నాగమల్లేశ్వరరావు ఐదు ఎకరాలు భూమిని కౌలుకు తీసుకొని ప్రతి పంట సాగు చేస్తే ప్రతి కాపు కొచ్చి తీసే సమయంలో తుఫాన్ వచ్చి పూర్తిగా తడిసి నానిపోయి ప్రతి గింజల నుంచి మొక్కలు వచ్చాయని పంట పరిశీలనకు వచ్చిన కౌలు రైతుల బృందం వద్ద వాపోయాడు. ప్రభుత్వం ఆదుకోకపోతే మాకు చావే శరణ్యమని రైతులు వాపోతున్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన రైతుల పంటలు పరిశీలించి వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డేవిడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ ఏ కొండూరు మండల పార్టీ కార్యదర్శి ముచ్చింతల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తుఫాను వల్ల నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. పంటల పరిశీలించిన బృందంలో రైతు సంఘం సీనియర్ నాయకులు దాడి ఆదినారాయణ, గోగులమూడి అంజిరెడ్డి, తేళ్లూరి సంగీత రావు, అప్పిడి ప్రభాకర్‌రెడ్డి, కే వెంకటేశ్వరరావు, ఎం కృష్ణ బి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- విస్సన్నపేట : విస్సన్నపేటలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని కార్మికసంఘాల కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర సమితి సభ్యులు మర్సకట్ల త్యాగరాజు కార్మిక సంఘం పతాకాన్ని ఆవిష్కరించి, ప్రసంగించారు. ఏఐటీయూసీ ఆవిర్భావం నుంచి కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారంలో నిరంతర పోరాటాలు చేసిన చరిత్ర ఉందని వివరించారు. ప్రభుత్వం అమలులోకి తీసుకురానున్న నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం సమగ్రచట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు దంతాల వెంకటేశ్వరరావు, గంజాల నాంచారయ్య, పసుమర్తి శ్రీనివాసరావు, గున్న శ్రీనివాసరావు, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

10 వేలు విరాళం

విశాలాంధ్ర-చల్లపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ ఒక్కలగడ్డ గ్రామానికి చెందిన హనుమానుల రాణి కుమారి రూ. 10 వేలు విరాళం అందించారు. అవనిగడ్డ నియోజకవర్గ కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్‌బాబుకు రూ.10 వేలు నగదును అందజేశారు. తన భర్త హనుమానుల శివరామకృష్ణ వర్ధంతి సందర్భంగా ఈ విరాళాన్ని అందజేశారు. తన భర్త నమ్మిన కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు పార్టీ బలోపేతానికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు రాణి కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, వక్కలగడ్డ గ్రామ శాఖ కార్యదర్శి నక్కా శ్రీను, నాగమల్లి పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర-కూచిపూడి: ఎన్టీఆర్ భరోసా అక్టోబర్ నెల పెన్షన్ నవంబరు 1న శనివారం పంపిణీకి సిద్ధమైనట్లు మొవ్వ మండలంలోని 16 సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ శుక్రవారం వెల్లడించారు. మండలంలో 8406 పెన్షన్లకు విడుదలైన రూ.3,64,13,500 రూపాయలు సచివాలయాలకు కేటాయించిన బ్యాంకులలో జమబడిన పెన్షన్ డబ్బులను బ్యాంకు నుంచి తీసుకొచ్చి మండలంలోని సచివాలయాల కేటాయించిన 194 మంది పంపిణీ సిబ్బందికి అందచేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం శనివారం ఉదయం నుంచి సిబ్బంది పంపిణీ చేస్తారని వెల్లడించారు.

ఇందిరకు కాంగ్రెస్ నేతల నివాళులు

విశాలాంధ్ర- విస్సన్నపేట : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ నేతలు శనివారం ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లోని మహాత్ముడు, ఇందిర, రాజీవ్‌ల విగ్రహాలకు పూలమాలలు వేశారు.

దెబ్బతిన్న పంటలను సీపీఐ పరిశీలన

విశాలాంధ్ర-విస్సన్నపేట:మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. విస్సన్నపేట మండలంలో తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను సీపీఐ బృందం పరిశీలించింది. మండలపార్టీ కార్యదర్శి ఎం.త్యాగరాజు అధ్యక్షతన జిల్లా రైతుసంఘం గౌరవాధ్యక్షుడు తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, కౌలురైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల డేవిడ్ తదితరులు ఈ పరిశీలన బృందంలో ఉన్నారు. మండలంలోని పుట్రేల, వేమిరెడ్డిపల్లి, కొర్లమండ, మారేమండ గ్రామాల్లో పర్యటించి, దెబ్బతిన్న పత్తి, మిర్చి, మినుము, వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పంటలు చేతికొచ్చే దశలో తుఫాను కారణంగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. భూ యజమానులకు వేల రూపాయలు ముందుగానే చెల్లించి పెద్దసంఖ్యలో రైతులు కౌలు వ్యవసాయదారులుగా పెద్దమొత్తం పెట్టుబడితో పంట సాగు చేపట్టినట్లు పేర్కొన్నారు. పత్తి, మిర్చి, మినుము పంటలకు ఎకరాకు రూ.50వేలు, వరి, మొక్కజొన్న, పండ్ల తోటలకు ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం ప్రకటించాలని కోరారు. అధికారపార్టీ నేతలతో సంబంధం లేకుండా అధికారులతో క్షేత్రస్థాయి విచారణ చేసి, నష్టపోయిన రైతుల వివరాలు సేకరించాలన్నారు. నష్టపోయిన రైతులకు పంటల బీమా సదుపాయం ద్వారా ఆదుకుని, రాయితీపై ఇన్‌పుట్ సబ్సిడీలు కల్పించాలని, దెబ్బతిన్న పంటను గిట్టుబాటు ధరకు మార్కెట్‌యార్డుల ద్వారా కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

'ఏఐటీయూసీ' అలుపెరగని పోరాటం

విశాలాంధ్ర-విజయవాడ: దేశంలో కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ అలుపెరగని పోరాటం చేసిందని ఏఐటీయూసీ నగర అధ్యక్షుడు బెరవ శ్రీనివాసరావు అన్నారు. ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నగరంలోని భవన నిర్మాణకార్మికుల ఆధ్వర్యంలో హనుమాన్‌పేటలోని కార్యాలయంపై యూనియన్ గౌరవ సలహాదారుడు పసుపులేటి కోటేశ్వరరావు పతాకాన్ని ఆవిష్కరించారు. బెవర శ్రీనివాసరావు మాట్లా డుతూ 1920వ సంవత్సరంలో బొంబాయి నగరంలో లజపతిరాయ్, మోతిలాల్, నెహ్రూ, డాంగేగర్ల అధ్యక్షతన ఏఐటీయూసీని స్థాపించారని తెలిపారు. నాటి నుండి కార్మికుల సమస్యలపై పోరాడుతుందన్నారు. నగర ప్రధాన కార్యదర్శి చీర్ల రామస్వామి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరంలో ముఖ్యపాత్ర వహించిదన దంలో అతిశయోక్తి లేదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మికుల జీవితాలతో మోదీ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చెల్లా వెంకట రమణ, రెడపొంగు ప్రభుదాసు, జగుపిల్ల శ్రీనివాసరావు, ఆకుల యేసు, పి పెద్ద లక్ష్మయ్య , షేక్ భాషా, వి అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్‌పై రాళ్లు

- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-విజయవాడ: సీఎం చంద్రబాబు సభ కోసం వేసిన రాళ్లతో వాకర్స్‌కు కాళ్లకు పలు గాయాలు అవుతున్నాయని సీపీఐ నగర నాయకులు కేవీ భాస్కరరావు తెలిపారు. ఇబ్బందికరంగా ఉన్నవాకింగ్‌ట్రాక్‌పై రాళ్లను తొలగించండి అంటూ సీపీఐ 58వ డివిజన్ నాయకులు, సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావును శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఆటో కార్మికులకు రూ.15 వేలు ఆర్థిక సాయం అందించే కార్యక్రమం అజిత్ సింగ్ నగర్ ఎంబీవీపీ స్టేడియంలో నిర్వహించిన సంగతి తెలిసిందేనని, ఇందు కోసం సభా ప్రాంగణంలో వేసిన రాళ్లను అధికారులు వదిలేశారని అన్నారు. దీంతో వాకింగ్ ట్రాక్ పై నడిచేందుకు, క్రీడాకారులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. నెలకొన్న సమస్యపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించితక్షణమే చర్యలు తీసుకోవా లని సంబంధిత అధికారులకు ఆదేశించారు. డివిజన్ కార్యదర్శి ఎం గురునాథం, కంది ఆదినారాయణ, సీహెచ్ గురవయ్య, టి బ్రహ్మాజీ, సంపత్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: ఏఐటీ యూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని పట్టణంలోని పలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేడుక లను ఘనంగా నిర్వహించారు. బలుసుపాడు రోడ్‌లో ఉన్న మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జిల్లా నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది ఏఐటీయూసీ అని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ ఎన్నో ఉద్యమాలను చేపట్టిందని, కార్మికులకు న్యాయంగా రావలసిన పలు సంక్షేమ పథకాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి వారిని ఆదుకునేందుకు ఏఐటీయూసీ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది జూనెబోయిన శ్రీనివాసరావు, జగ్గయ్యపేట నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అంబోజీ శివాజీ, మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్, కార్యదర్శి వీర్ల శ్రీను కర్ల జోజి, షేక్‌ఖాజా, పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అప్రమత్తతోనే క్యాన్సర్ నివారణ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అప్రమత్తతోనే క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చు అని కన్సల్టెంట్ మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ కె. లక్ష్మీ ప్రియదర్శిని తెలిపారు. శుక్రవారం ప్రపంచ రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని డివిజనల్ రైల్వే హాస్పిటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్యాన్సర్‌ను తొలిదశలో కనుగొనటం ద్వారా నూరు శాతం నివారణ సాధ్యమన్నారు. నేడు మహిళలు ఎక్కువగా గర్భసంచి ,బ్రెస్ట్ క్యాన్సర్లకు గురవుతున్నారన్నారు. మహిళల్లో ఈస్ట్రోజన్ ఎక్కువ విడుదల అవటం, 40 నుండి 50 సం.ల తరువాత మోనోపాజ్ ఆగిపోవడం బ్రెస్ట్‌పై గడ్డలు, చనుమొనల నుండి ద్రవాలు, రక్తం వంటివి గమనిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. డివిజన్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎ.వి.ఎస్.కె. ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యంగా 40 ఏళ్ల పైబడిన మహిళలు కాలానుగుణంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. "సమర్థవంతమైన చికిత్సకు ముందస్తుగా గుర్తించడం కీలకం. ప్రాణాలను కాపాడటానికి అవగాహన మొదటి అడుగు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ ఆరోగ్యం,కుటుంబ సంక్షేమం డాక్టర్ ఎం. జైదీప్,సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతా దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - చల్లపల్లి : ఉక్కుమనిషి, భారతదేశ తొలి హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని చల్లపల్లిలో శుక్రవారం ఉదయం నిర్వహించారు. చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ పార్కు నుంచి పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రముఖులు, వాకర్స్ ప్రతినిధులు ర్యాలీ నిర్వహించి ప్రధాన సెంటరులో మానవహారం ఏర్పాటు చేశారు. ఏకార్యక్రమంలో ఎస్ఐలు పివిస్.సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ, ట్రైనీ ఎస్ఐఐ శ్రీలత, ప్రముఖులు జి.వి.తాతారావు, తోట కృష్ణారావు, ఉప్పల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర-నందిగామ : కూటమి ప్రభుత్వం ముందస్తు చర్యల వలన మొంథా తుఫాన్ ద్వారా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆస్తి నష్టం ప్రాణం నష్టం లేకుండా ప్రజలకు అండగా నిలిచామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ముంపు ప్రాంతాలలోని వారిని నందిగామ పునరావాస కేంద్రాలకు తరలించి వారికి ప్రభుత్వం నుండి అన్ని రకాల సౌకర్యాలు అందించడమే కాకుండా 100 మత్యకార కుటుంబాలకు ప్రభుత్వ ఆసరా ద్వారా 50 కేజీల బియ్యం వంటనూనె, పంచదార, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, నిత్యవసర సరుకులు స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి స్థానిక కూటమి నేతలతో కలిసి ఆమె వరద బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముంత తుఫాన్ ప్రభావం తో ముంపు ప్రాంతాల ఎటువంటి ఇబ్బందులు పడకుండా వారిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి అన్ని సౌకర్యాలు ప్రభుత్వమే చూసుకుందని అన్నారు అదే కాకుండా ముందస్తు చర్యల ద్వారా ప్రజలు కూడా అలర్ట్ గా ఉండి ముంత తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొన్నారని పేర్కొన్నారు సమర్థవంతమైన నాయకుని పాలనలో ప్రజలకు ఎటువంటి వికట్లు ఉండవని మరోసారి రుజువు అయిందని ఆమె అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తో పాటు రాష్ట్రంలో ఉన్న రాజకీయ నాయకులను సంబంధిత అధికారులను ఎప్పటికప్పుడు ఒక ఐక్యంగా ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచడమే ఈ తుపాను సమర్థవంతంగా ఎదుర్కోవటానికి దోహదపడిందని పేర్కొన్నారు. అంతేకాకుండా స్థానిక నాయకత్వం అలాగే అధికారులు కూడా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తమకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తూ సమస్య ఉన్న ప్రతి చోటికి తమతో కలిసి నడుస్తూ తుఫాన్ ప్రభావాన్ని ప్రజలపై పడకుండా కాపాడగలిగామని అన్నారు దీని ద్వారా ప్రభుత్వ నిబద్ధత ప్రతిబందించిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ,మున్సిపల్ కమిషనర్ లోవరాజు, ఎమ్మార్వో సురేష్, వివిధ శాఖల అధికారులు కూటమి నేతలు స్థానిక బాధ్యులు విరివిగా పాల్గొన్నారు.

వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): దేశ సమగ్రత, ఐక్యత కోసం కృషి చేసిన గొప్ప దేశభక్తుడు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అడ్మిన్ డీసీపీ కేజీవీ సరిత అన్నారు. శుక్రవారం విజయవాడ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. డీసీపీ కేజీవీ సరిత మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి, ఎన్నో సంస్థానాలను భారత దేశంలో విలీనం చేసేందుకు దృఢ సంకల్పంతో ఎలాంటి వత్తిడికి లొంగకుండా కీలక పాత్ర పోషించిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. అనేక పోరాటలు చేసి స్వాతంత్రం సాధించుకున్నారని గుర్తు చేశారు. అలాగే హోంమంత్రి స్థానంలో కూగా దేశ ప్రజల కోసం కృషి చేశారని తెలిపారు. విభిన్న సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిలైనా మన దేశంలో ప్రజలందరూ, అలాగే యువత ఐక్యమత్యాన్ని పాటించి దేశం మరింత అభివృద్ధి చెంది ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచేలా కలిసికట్టుగా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశ సమగ్రతను కాపాడడానికి పునరంకితం

విజయవాడలో పోలీసుల ఐక్యతా రన్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): దేశ సమగ్రతను కాపాడడానికి పునరం కితం అవుతామని డీసీపీ ఎస్‌డీవీ ప్రసాద్ అన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పోలీసులు సమైక్యతా రన్‌ను నిర్వహి ంచారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజయవాడ బందర్ రోడ్డులోని వ్యాస్ కాంప్లెక్స్ నుంచి కలెక్టరేట్ వద్దకు వెళ్లి తిరిగి వ్యాస్ కాంప్లెక్స్ వరకుసమైక్యతా రన్‌ను నిర్వహించారు. డీసీపీ ప్రసాద్ మాట్లాడుతూ సమగ్రత, భద్రతను కాపాడడానికి స్వయంగా అంకితమవుతామని, ఈ సందేశాన్ని తోటివారందరిలో విస్తరింప చేయడానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏఆర్ ఏడీసీపీ కే.కోటేశ్వర రావు, ఏసీపీలు, సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అమరవీరుల త్యాగలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు పురస్కరించుకొని అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. డి అడ్రస్ మాన్ వద్ద నుంచి వ్యాస్ కాంప్లెక్స్ వరకు పోలీసు అమరవీరులను స్మరించు కుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖరబాబు మాట్లాడుతూ అక్టోబర్ 21వ తేదీ నుండి 31 వతేదీ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను వివిధ అంశాలపై రూపొందించిన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే అక్టోబర్ 31వతేదీన జాతీయ ఏక్తా దివాస్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ రెండింటినీ కలుపుకుని దేశ ఐక్యతను మనం అందరం కట్టుబడి ఉండాలనే ఉద్దేశ్యంతో అందరం ప్రతి ఏడాది అక్టోబర్ 21వతేదీ నుంచి 31వతేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నేపథ్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం అనేక అనవాయితీగా వస్తుందన్నారు. ముఖ్యంగా ఓపెన్ హౌస్, రక్తాదాన శిబిరం, వైద్య శిబిరం, వ్యాసరచనా పోటీలను నిర్వహిస్తూ అమరవీరుల స్మరించుకుంటామన్నారు. ఈ ఏడాది మొంథా తుఫాన్ వలన వివిధ కార్యక్రమాలను నిర్వహించుకోలేకపోయామని తెలిపారు. విద్యార్థులకు కలిసి మానవహారంగా ఏర్పడి, రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు కేజీవీ సరిత, కే.తిరుమలేశ్వర్‌రెడ్డి, ఏబీటీఎస్ ఉదయరాణి, ఎస్‌వీడీ ప్రసాద్, ఏసీపీలు, సీఐలు, పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్‌గా వంపు గడవల చౌదరి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-బ్యూరో మచిలీపట్నం : శుక్రవారం జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఇమడబత్తుల దిలీప్ సమక్షంలో మచిలీపట్నం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్‌గా వంపుగడవల చౌదరి పదవీ బాధ్యతలు స్వీకరించారు. అర్బన్ బ్యాంక్ ముఖ్య కార్యదర్శి రాజ్ కుమార్ చౌదరి చే పదవీ ప్రమాణం చేయించిన అనంతరం చౌదరిని పాలకవర్గ సభ్యులు కూటమి నాయకులు, శ్రేయోభిలాషులు శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మచిలీపట్నం జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, జనసేన పార్టీ నాయకులు డివిజన్ ఇన్చార్జ్‌లు గంపల భవాని, మహమ్మద్ భాష, కొండ మేస్త్రి, ఉడుముల బుజ్జి, పినిశెట్టి వేణు, మణిబాబు, మోకా రవి,ఏసు, త్రిపురారి తరుణ్, లంకే శ్రీనివాస్, వడ్డి చిరంజీవి, శాయన శివయ్య, రాంజ్యోతి, కోటి, కె. ప్రసాద్, వీరబాబు, సాయికృష్ణ, గంపల కృష్ణ, పవన్, లక్ష్మణ్, పృధ్వి, రమేష్, వన్నెంరెడ్డి శ్రీనివాస్, మురళి, రాజేష్, ఎరువ శ్రీనివాస్ అర్బన్ బ్యాంకు పాలక వర్గ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింటు, విజయవాడ, భవానీపురం, రంగూన్ సాహెబ్ వీధి, స్వాతి థియేటరు దగ్గర, డోరు నెం. 75-4-2 కాపురస్తులు, **బాలాజీ పెరుమాళ్ల గారి భార్య భాగ్య ప్రమోద పెరుమాళ్ల గారి** సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింటు కృష్ణాజిల్లా, పామర్రు, కొండిపర్రు, డోరు నెం.2-1రుకు కాపురస్తులు అయిన **గొర్రెల శివ శంకరరావు గారి కుమారుడు గొర్రెల రాజేష్ గారి** వద్దనుండి క్రయం పొందు నిమిత్తము **ది.05-05-2025న** విక్రయం ఖరారు ఎగ్రిమెంటును వ్రాయించుకొనియున్నారు. కావున, ఈ క్రింది షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి ఆక్షేపణలు వున్న యెడల 10రోజులలోపు ఈ క్రింది అడ్రస్సుకు లిఖిత పూర్వకముగా తెలియజేయకోరుచున్నారు. ఈ గడువు దాటిన పిదప వచ్చు అభ్యంతరములు నా క్లయింటును ఏవిధముగా బైండుచేయజాలవు.

<u>షెడ్యూలు:</u> ఎన్.టి.ఆర్. జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన గొల్లపూడి గ్రామములో గల ఆస్తికి **రీ.సర్వే నెం.137/1ఇ2రు దాఖలా చ.గ.410.0లు** స్థిరాస్తి నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** అ40.0లు వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** వెంకట భాస్కర ఎస్టేటు వారి ఆస్తి, **పడమర:** ముప్పా శేతు నారాయణ మరియు ముప్పా పద్మజ మరియు శ్రీసాయి పవన్ ఎంటర్ ప్రైజెస్ వారల ఆస్తి,**ఉత్తరము:** శ్రీసాయి పవన్ ఎంటర్ ప్రైజెస్ వారి ఆస్తి.

యీ నాలుగు హద్దుల మధ్య **చ.గ. 410.0లు** స్తిరాస్తి ఖాళీ నివేశన స్తలము యావత్తు యీజుమెంటు హక్కులతో సహాయున్నా.

సామా తరుణ్ సాయి, న్యాయవాది
డోరు నెం.5-7-11, చిట్టినగర్
విజయవాడ-1. సెల్: 81433 14335

CHANGE OF NAME

I, JARAPALA VENKATESWARA RAO, S/O VASYA, R/o Gyama Thanda Village, Krishnaraopalem, A.Konduru Mandal, N.T.R Dt, A.P., previously called as **JARAPALA VENKATESWARA RAO,** I have changed my name from **JARAPALA VENKATESWARA RAO (OLD NAME), to JARA BALA VENKATESH NAYAK (NEW NAME).** Hence forth I will be called as **JARABALA VENKATESH NAYAK (NEW NAME).**

KVB Karur Vysya Bank — Smart way to bank — ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

భవానీపురం బ్రాంచ్, డోర్.నెం.76-8-4, స్వాతి థియేటర్ రోడ్డు, భవానీపురం, విజయవాడ-520 012, ఫోన్ : 2412275

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం **తేది.11-11-2025అనగా** మంగళవారం మధ్యాహ్నం **3.00 గం॥లకు** మా బ్రాంచ్ ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకుందామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

<u>షరతులు నిబంధనలు:</u> **1)** వేలంలో పాల్గొనదలచినవారు **రూ.10,000/-లు** ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. **2)** హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. **3)** నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. **4)** ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. **5)** అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. **6)** ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. **7)** అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. **8)** జి.ఎస్.టి. వర్తించబడును., **9)** ఆన్‌లైన్ బిడ్స్ కూడా స్వీకరించబడును.

ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	ఆభరణముల సంఖ్య	బంగారం బరువు గ్రా॥లో
149495300018580	వీర్ల ఆంజనేయులు, తండ్రి సురభయ్య డోర్.నెం.76-10/3/29, చర్చిరోడ్డు, కామకోటినగర్, భవానీపురం, విజయవాడ-12	5	20.700

తేది : 31-10-2025
ప్రదేశం : భవానీపురం

సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

పోలీసు శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

– పరుచూరి రాజేంద్ర బాబు డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్సై. కానిస్టేబుల్ వరకు 13 కేటగిరీల్లో 11,639 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, హెూం శాఖ నివేదిక ఇచ్చినా పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టలేదని అన్నారు. పోలీసు శాఖలో భారీగా ఖాళీలు ఉన్నాయని అధికారులు, సిబ్బంది శాఖను వేధిస్తోందనీ డీజీపీ స్థాయి అధికారులు ప్రభుత్వా నికి లేఖ రాసినా స్పందన కొరవడిందని తెలిపారు. ఎస్సై(సివిల్)182, రిజర్వ్ ఎస్సై(ఏఆర్)116, రిజర్వ్ ఎస్సై (ఎస్ఏఆర్ సీపీఎల్)18 రిజర్వ్ ఎస్సై (ఏపీఎస్పీ)53, ఎస్సై (కమ్యూనికేషన్)61, ఎస్సై (పీటీవో)14, పోలీస్ కానిస్టేబుల్ (సివిల్)3.622,పోలీస్ కానిస్టేబుల్ (ఏఆర్) 2,000, పోలీస్ కానిస్టేబుల్ (ఏపీఎస్పీ)పోలీస్ కానిస్టేబుల్ 4,587, (ఎస్ఏఆర్ సీపీఎల్) లతో సుమారుగా 11.639 పోస్టులు భర్తీ చేయాల్సి ఉందని హెూం శాఖ ప్రభుత్వానికి ఇటీవల నివేదిక సమర్పించిందనీ తెలిపారు. ఎన్నికల సమయంలో యువగళం పాదయాత్ర లో మంత్రి నారా లోకేష్ కాలి పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేస్తానని హామీ ఇచ్చి ఏడాదిన్నర అవుతున్నా పోలీసు శాఖలో ఖాళీల భర్తీపై ఇంకా దృష్టి సారించకపోవడం దురదృష్టకరమన్నారు. దీంతో లక్షలాదిమంది అభ్యర్థులు కోచింగ్ సెంటర్లలో మగ్గిపోతున్నారని నోటిఫికేషన్ల కోసం పుస్తెలను తాకట్టు పెట్టి శిక్షణ పొందుతూన్నారని అన్నారు. అభ్యర్థుల భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం తక్షణమే నోటిఫికేషను విడుదల చేయాలని కోరారు.

విజయవాడ డివిజన్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్): సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం విజయ వాడ డివిజనల్ కార్యాలయంలో రాష్ట్రీయ ఏకతా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం)ను ఎంతో ఉత్సాహంగా, దేశభక్తితో రైల్వే విజయవాడ డివిజన్ సిబ్బంది, అధికా రులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియా విజయవాడలోని డివిజనల్ ప్రధాన కార్యాలయంలో అధికారులు,సిబ్బందికి రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాసేవలో ఐక్యత, సమగ్రత, పారదర్శ కతను బలోపేతం చేయడం పట్ల రైల్వే సిబ్బంది నిబద్ధ తను ఈ ప్రతిజ్ఞ పునరుద్ఘాటించింది. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ 560కి పైగా సంస్థానాలను ఏకం చేయడంలో ఏకీకృత దేశానికి పునాది వేయడంలో భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన కీలక పాత్రను వివరించారు. ప్రజా జీవితంలో సర్దార్ పటేల్ అంకితభావం, జాతి నిర్మాణం, సమగ్రత యొక్క ఆదర్శాల నుండి ప్రేరణ పొందాలని ఆయన సిబ్బందిని కోరారు. అనంతరం డివిజన్ 'యూనిటీ కోసం పరుగు'ను కూడా నిర్వహించారు. ఇది సామూహిక బలం ఏకత్వ స్ఫూర్తికి ప్రతీక. రైల్వే ఉద్యోగులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని, జాతీయ గర్వం, సామరస్యం,సంఘీభావం యొక్క సందేశాన్ని ఇచ్చారు.

రోడ్లపై చెత్త వేస్తే జరిమానా

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రోడ్లపై చెత్త వేస్తే జరిమానా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘించినా భారీగా జరిమానా విధించటం జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు. కమిషనర్ ఆదేశాల మేరకు రోడ్ల పైన చెత్త వేసిన వారిపై శానిటేషన్ అధికారులు నమోదు చేసిన కేసులను శుక్రవారం స్థానిక సర్కిల్- 2 కార్యాలయంలో విచారణ నిర్వహించారు. మొబైల్ కోర్టు 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్‌బాబు, శానిటరీ ఇనస్పెక్టర్లు నమోదు చేసిన 11 కేసులపై విచారణ జరిపి నేరం రుజువు కావటంతో వారికి రూ.3,720 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. మరోసారి ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని న్యాయమూర్తి హెచ్చరించారు. అనంతరం కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ రోడ్లపై చెత్త వేసిన, మురుగు ప్రవాహానికి ఆటంకం కలిగించినా, రోడ్లపైన పెంపుడు జంతువుల్ని ఉంచినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించిన వారిపై మొబైల్ కోర్ట్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్-2 ప్రభుదాస్, ఏఎంఓహెచ్-2 డాక్టర్ బాబు శ్రీనివాస్, శానిటరీ సూపర్వైజర్లు సలీం మహమ్మద్, శివరామ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్లు జమలయ్య, హేమంత్, బుజ్జిబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని, విద్యార్థులు గంజాయి, తదితర మత్తు పదార్థాల బారిన పడితే భవిష్యత్ అంధకార మవుతుందని, డ్రగ్స్ ఆరోగ్యంతో పాటు జీవితాన్ని, కుటుంబాన్ని నాశనం చేస్తుందని నందిగామ ఎసిపి ఏ బి జి తిలక్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ఈగల్ టీమ్స్ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ రాజశేఖర్ ఆదేశాల మేరకు శుక్ర వారం కంచికచర్ల మిక్ ఇంజనీరింగ్ కళా శాల ఆడిటోరియంలో యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహి ంచారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్రీయ ఏకతా దివస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్లో విద్యార్థులచే మానవహారం, ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాశాలలో విద్యార్థులు ఉద్దేశించి ఎసిపి ఏబిజి తిలక్ మాట్లాడుతూ డ్రగ్స్ ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని కూడా నాశనం చేస్తుందని, యువత తమ శక్తి యుక్తులను మత్తు పదార్థాలకు అలవాటు పడి వృథా చేసుకోవద్దన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ నిర్మూలన కార్యక్ర మంలో భాగస్వా ములై ప్రజలను దరిచేర్చి చైతన్యవంతులను చేయాలని కోరారు. యువత ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసే మాదక ద్రవ్యాల వినియో గాన్ని పూర్తిగా రూపుమాపేందుకు ప్రజల ంతా భాగస్వాములు కావాలని పిలుపు ఇచ్చారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నందిగామ గ్రామీణ సిఐ డి. చవాన్, ఈగల్ టీమ్ సీఐ ఎం. రవీంద్ర, ఎస్సైలు పి. విశ్వనాథ్, అనిల్, అభిమన్యు, రామాంజనేయులు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వంశీ కిరణ్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకారాలు అందిస్తా : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెడన: ఆగస్త్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఎంతో ప్రఖ్యాత గాంచిన పెడనలోని శ్రీ గంగా పార్వతి సమేత ఆగస్త్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన స్ట్రాంగ్ రూమ్, ఆఫీసు రూమ్, వాటర్ ట్యాంకులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి, అభివృద్ధి కమిటీ సభ్యులు ఎంతగానో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. పారిశ్రామిక వేత్త లక్ష్మీపురపు అజయ్ బాబు ఆలయ అభివృద్ధికి భారీ విరాళం ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో స్ట్రాంగ్ రూమ్ ఆఫీస్ రూమ్ వాటర్ ట్యాంకుల నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించారన్నారు. కమిటీ పై ఉన్న నమ్మకం విశ్వాసం కారణంగానే దాతలు ఉదారంగా విరాళాలు ఇచ్చారన్నారు. అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు వేణుగోపాలరావు సారధ్యంలో జరిగిన ఈ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈవో కృష్ణారావు ఆలయానికి సోలార్ సిస్టం ఏర్పాటు చేసిన అర్జా సత్యనారాయణ జెడ్పీటీసీ సభ్యుడు అర్జా. వెంకట్ నగేష్ కౌన్సిలర్ మట్ట శివ పావని, పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ, బిజెపి పట్టణ అధ్యక్షుడు మామిడి లక్ష్మీనారాయణ, గుప్తా ప్రపంచ ఆర్యవైశ్య సభ కృష్ణాజిల్లా అధ్యక్షుడు మామిడి ప్రసాద్, మాజీ ఫ్లోర్ లీడర్ కట్ట హేమ సుందర మూర్తి, శ్యామలాంబ కమిటీ ఆలయ చైర్మన్ బొడ్డు దీక్షనందుడు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణ కోసం ఫ్రైడే డ్రై డే

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు దోమల వల్ల కలిగే వ్యాధుల నుండి నివారణకు ఫ్రైడే ఫ్రైడేపై శుక్రవారం జెండా చెట్టు సెంటర్, వన్‌టౌన్ ప్రాంతాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలు దోమల బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కల్పించారు.

వరద ముంపు పడిపోయిన ఇళ్లు

విశాలాంధ్ర-కూచిపూడి: మొంథా తుపాన్‌కు వీచిన గాలులకు కురిసిన వర్షానికి మొవ్వ మండలంలో 22 ఇళ్ళు దెబ్బతిన్నట్లు తాసిల్దార్ కే మస్తాన్ శుక్రవారం వెల్లడించారు. మొవ్వలో ఏడు, పెదపూడి, కోసూరు లో మూడేసి చొప్పున, కాజ, చినముత్తేవి, కూచిపూడి లలో రెండేసి చొప్పున, అవురుపూడి, భట్లపెనుమర్రు, బార్లపూడిలలో ఒక్కొక్క ఇల్లు దెబ్బతిన్నట్లు ఆయన తెలిపారు. తుఫానుకు దెబ్బతిన్న ఇళ్ల వివరాలను కృష్ణా జిల్లా కలెక్టర్ నివేదిక పంపినట్లు ఆయన వివరించారు.

వరికి రూ.25 వేలు ప్రకటించాలి

విశాలాంధ్ర- తోట్లవల్లూరు: మొంథా తుఫానుతో భారీగా వరి పంట చేలకు నష్టం వాటిల్లి ందని చిన్న సన్నకారు రైతులతో పాటు కౌలు రైతులు కూడా ఆర్థికంగా నష్టపోయారని ఉయ్యూరు మండల రైతు సంఘం అధ్యక్షులున్నే సుబ్బారావు అన్నారు. శుక్రవారం రైతులు కౌలు రైతులతో కలిసి మండల వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ వినతి పత్రం సమర్పించారు. తుఫాను బీభత్సానికి గురైన వరి పంటకు ఎకరానికి రూ.25 వేలు పరిహారం ఇప్పించాలని ఆయన కోరారు. ఈ క్రాప్ నమోదు చేసుకోని కౌలు రైతులు మండలంలో చాలామంది ఉన్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం షరతులు లేకుండా నిబంధనలను సడలించి రైతులందరికీ పరిహారం ఇప్పించాలన్నారు. భూ యజమానితో సంబంధం లేకుండా ఉచిత పంటల భీమా సౌకర్యం కౌలు రైతులకు అమలయ్యేలా చూడాలని విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనగాని శ్రీనివాసరావు యల మంచిలి సుదీర్ నల్లూరి రమేష్ బోయిన శ్రీనివాసరావు తోటరామయ్య పాల్గొన్నారు.

పాగోలులో శాస్త్రవేత్తల పర్యటన

విశాలాంధ్ర - చల్లపల్లి: అకాల వర్షాల కారణంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర సందర్శన చేపట్టారు. చల్లపల్లి మండలం పాగోలులో ఘంటసాల కేవికే శాస్త్రవేత్తల బృందం శుక్రవారం పర్యటించి పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వరి పంట గింజ పాలుపోసుకునే దశలో ఉందనీ, అకాల అధిక వర్షాలకు పంట దెబ్బతిని తాలు గింజలు ఏర్పడే అవకాశం ఉందని కేవికే సమన్వ యకర్త డా.డి.సుధా రాణి అన్నారు. వర్షాలకు మాని పండు తెలుగు ఆశించే ఆస్కారం ఉంటుందని, నివారణకు వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ప్రొపికోనజోల్ 200 మి.లీ ఎకరానికి పిచికారీ చేసుకోవాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతల వలన దోమ ఉధృతి కూడా పెరిగే అవకాశం ఉన్నందున పైమెట్రోజెన్ 120 గ్రా, లేదా డైనోటెఫ్యూరాన్ 80 గ్రాములు ఎకరానికి చొప్పున పిచికారీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డా.రేవతి, చల్లపల్లి ఏవో కె.మురళీకృష్ణ, వీఏఏ శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-మచిలీపట్నం: స్థానిక సీపీఐ కార్యాల యంలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకు యర్రం శెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన శుక్ర వారం జరిగింది. అధ్యక్షులు తాటిపర్తి రామకృష్ణ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భ ంగా ఏఐటీయూసీ నాయకులు మోదు మూడి రామారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మనం సాధిం చుకున్న హక్కులను కాలురాస్తున్నాయని 8 గంటల పని కోసం ప్రపంచం మొత్తం పెద్ద ఎత్తున పోరాటాలు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని విధా నాన్ని ప్రవేశపెట్టిందని, దానిని అమలు పరిచేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం 10 గంటలు పని విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వ సంస్థలని ప్రైవేట్ పరం చేస్తున్నా యన్నారు. ఇప్పుడు మన హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎర్రం శెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూమన హక్కులు సాధించుకోవాలన్నారు. జీతాలు సక్రమ ంగా చెల్లించకుండా కాలయాపన చేస్తు ంటే మనందరం ఒకే మాట మీద ఉండి నిరసన తెలియజేయడంతో మన జీతాలు మనకు అందాయని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో కర్నాటి అర్జున్ రావు, సీపీఐ నియోజవర్గ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్, మహిళా సమైక్య నాయకురాలు ఓడుగు రత్నకుమారి, యర్రంశెట్టి శ్రీమన్నారాయణ, గుర్రం దుర్గారావు, నజీర్ హుస్సేన్, సంధ్యారాణి, కుమారి వీరమ్మ, మంగమ్మ, ముకుందమ్మ, భవన నిర్మాణ నాయకులు తురక లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్, ఆర్టీసీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బెల్లంకొండ కోటేశ్వరావు నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సర్వేజన ఆస్పత్రి ఎదుట

విశాలాంధ్ర-మచిలీపట్నం: హక్కుల సాధన కోసం నిరంతరం ఏఐటీయూసీ కృషి చేసిందని ప్రభుత్వ సర్వేజన ఆసు పత్రి సూపర్డెంట్ కే ఆశాలత అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భవ దినోత్స వం జరిగింది. ఆస్పత్రి ఎదుట ఉన్న సీపీఐ పార్టీ స్థూపానికి సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు జెండాని ఆవిష్కరించగా మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ స్థూపాన్ని డాక్టర్ భాను మూర్తి జెండాను ఆవిష్కరించారు. ఏఐటీ యూసీ జెండాను సూపర్డెంట్ కే ఆశలత మాట్లాడుతూ కార్మికులు హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ ఆవిర్భ వించిందని ఆమె అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితం వలనే కార్మి కులు ఈ రోజున నిబ్బరంగా ఉన్నారని ఆమె వెల్లడించారు. ఆర్ ఎం ఓ నిరంజన్ కుమార్, డిప్యూటీ సూపర్డెంట్లు ఎం శ్రీనివాసరావు, లీలా ప్రసాద్ రామకృష్ణ, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు బెల్లం కొండ కోటేశ్వరరావు, బట్రా రాంబాబు, అంజనీ కుమార్, లీగల్ అడ్వైజర్ చలపాటి రాజేష్, ఏఐటీయూసీ నాయ కులు యర్రం శెట్టి ఈశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఓడుగు చైతన్య కుమార్, ఓడుగు రత్న కుమారి, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బ్యూరో మచిలీపట్నం : ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని మచిలీపట్నంలో నేషనల్ కాలేజి వద్ద గల యునైటెడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద శానిటేషన్ వర్కర్స్, బలరాముని పేట లోని కామ్రేడ్ తు ర అచ్చయ్య స్థూపం వద్ద, ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఏఐటీయూసీ అనుబంధ సంఘాల వద్ద జెండాలు ఆవిష్కరించారు. 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏఐటీయూసీ జిల్లా నాయకులు లింగం ఫిలిప్పు మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి జాతీయ కార్మిక సంఘం ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అని ఫిలిప్ అన్నారు. ఈ సంఘం 1920 అక్టోబర్ 31వ తేదీన బొంబాయి నగరంలో స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజిపతి రాయ్ అధ్యక్షతన స్థాపించబడిందని, ఈ సంఘంలో జవహర్‌లాల్ నెహ్రూ, బాలగంగాధర తిలక్, వివి గిరి దాంగే తదితర పెద్దలు నాయకత్వం వహించారని, స్థాపించిన నాటి నుండి 105 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసి 106వ సంవత్సరంలో అడుగు పెట్టిందని, ఏఐటీయూసీ స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా పాల్గొన్నదని నాటి నుంచి నేటి వరకు అనేక పోరాటాలు చేస్తూ కార్మిక చట్టాలను కాపాడుతూ కార్మిక హక్కులను పరిరక్షిస్తూ, కార్మిక సమస్యలను పరిష్కరిస్తూ ఉన్నదని, ఈ పోరాటం లో అనేక మంది త్యాగాలు చేసి జైలుపాలయ్యారని, బ్రిటీష్ వారిచే అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. నేటికి ఏఐటియుసి కార్మికులకు కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి సమగ్ర చట్టాన్ని చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి 44 కార్మిక చట్టాలను పునరుద్దరించాలి అని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపి ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక, ఉద్యోగ, ప్రజ, రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఏఐటీయూసీ పోరాటం చేస్తుందని ఫిలిప్ అన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఒంటిపులి లక్ష్మణరావు మాట్లాడుతూ ఏఐటీయూసీ కార్మిక సంఘం కార్మికులపై నిస్వార్థంతో పనిచేస్తు ందని, కార్మికులకు అండగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మెడికల్ శానిటేషన్ కాంట్రాక్ట్ వర్కర్లకు పెండింగ్ జీతాలు, పిఎఫ్ బకాయిలు వెంటనే చెల్లించాలని, ఇప్పటికే వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహించినా యాజమాన్యానికి, కాంట్రాక్టరుకు ఎలాంటి చలనం లేదని, ఇక ముందు ఆందోళనను తీవ్రతరం చేస్తామన్నారు. తొలుత బలరాముని పేటలోని తురక అచ్చయ్య స్థూపం వద్ద ఏఐటీయూసీ జెండాను లింగం ఫిలిప్ ఆవిష్కరించగా తురక లక్ష్మయ్య పాల్గొన్నారు. తదుపరి ఆర్టీసీ కార్గొ యూనియన్ స్తూపం వద్ద ఏఐటీయూసీ జెండాను లింగం ఫిలిప్ ఎగురవేయగా జి. దుర్గారావు, శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. సర్వజన ఆసుపత్రి వద్ద మెడికల్ శానిటేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూని

యన్ స్థూపం వద్ద జెండాను ఏఐటీయూసీ జిల్లా నాయ కులు లింగం ఫిలిప్ ఆవిష్కరించారు. మచిలీ పట్నం సర్వజన ఆసుపత్రి వద్ద శానిటేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో గేటు వద్ద జెండాను సూపరింటెం డెంట్ ఆశాలత జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్, భానుమూర్తి, ఆర్ఎంఓ నిరంజన్, యూని యన్ నాయకులు ఫణీంద్ర, దుర్గాప్రసాద్, జోసఫ్, జన్ను లక్ష్మీ,దుర్గ, కమల తదితరులు పాల్గొన్నారు. తదుపరి యునైటెడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో స్తానిక నేషనల్ కాలేజి వద్ద గల పవర్ స్టేషన్ వద్ద జెండాను నియోజకవర్గ కార్యదర్శి ఒఎల్ రావు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండె మణిపాల్, ఏ. శ్రీనివాస్, దుర్గారావు, ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కెరటం ఏఐటీయూసీ

-సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: కార్మికుల హక్కుల కోసం ఎగిసిపడిన ఉద్యమ కెరటమే ఏఐటీయూసీ అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు అన్నారు. పారిశ్రామిక కేంద్రమైన ఇబ్రహీంపట్నంలోని ఏఐటీయూసీ కార్యాలయం వద్ద వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీహెచ్ కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ఏఐటీయూసీ పతాకాన్ని ఎగురవేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం ఏఐటీయూసీ నాయకులు జి రాము అధ్యక్షతన జరిగిన సభలో కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏఐటీయూసీ నిర్వహించిన కార్మిక వర్గ పోరాటాలు, సాధించిన విజయాలు, త్యాగాలను వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మికవర్గ వ్యతిరేక విధానాలు కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేట్ కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టి ప్రైవేటీకరణ విధానాలను అలంభిస్తున్నాయని మండిపడ్డారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా విరోచిత పోరాటాలకు కంకణబద్దులు కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ మైలవరం నియోజకవర్గం కార్యదర్శి బుడ్డి రమేష్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, వివిధ రంగాల కార్మిక సంఘాలకు చెందిన నాయకులు షేక్ సుభానీ, యన్‌వి కృష్ణారావు, ప్రసాద్ నాగరాజు, మాణిక్యాలరావు, మల్లేశ్వరరావు, షేక్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పాండురంగస్వామికి పట్టువస్త్రాలు సమర్పణ

మంత్రి కొల్లు రవీంద్ర దంపతులు

విశాలాంధ్ర-బ్యూరో మచిలీపట్నం : నగరంలోని చిలకలపూడిలో స్వయంభూగా వెలిసిన శ్రీ పాండురంగస్వామి కి శుక్రవారం ఉదయం మంత్రి కొల్లు రవీంద్ర సతీసమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి బ్రహ్మోత్సవాల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిదులతో మాట్లాడుతూ 1929వ సంవత్స రంలో భక్త నరసింహులు స్వామిని ప్రసన్నం చేసుకున్నారని అప్పటి నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయ న్నారు. పండరీ పురం తర్వాత దక్షిణ భారత దేశంలోనే మచిలీ పట్నంకు ఎంతో ప్రాముఖ్యత ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వన రులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శు క్రవారం కార్తీక శుద్ధ దశమి నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవు తున్నాయని, వచ్చే నెల నవంబర్ 5వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, సిటీ బ్యాంక్ చైర్మన్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ బాబాప్రసాద్, స్థానిక నాయకులు సుబ్రహ్మణ్యం, ఫణికుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపిక

– 22వ జాతీయస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ టోర్నీకి రాష్ట్ర జట్లు

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : జమ్మూ కాశ్మీర్ లోని శ్రీనగర్‌లో నవంబర్ 1 నుండి 6 వరకు జరుగనున్న 22వ జాతీయస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌కు ఆంధ్రప్రదేశ్ జట్లు పయనమైనట్లు ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ ఛాంపియన్ షిప్‌లో ఆంధ్రప్రదేశ్ పురుషుల, మహిళల జట్లు ప్రాతినిత్యం వహిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జట్టు సభ్యులకు అధ్యక్షులు వి.శ్రీనుబాబు, కోశాధికారి బి.నీరజ, తదితరులు శు భాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జట్టు సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. పురుషుల విభాగంలో ఎస్.ఆరోన్ రోనల్ డిన్ హెూ, భాను ప్రకాష్ (అనంత పురం), ఎస్.విహిత్ (కృష్ణాజిల్లా), ఎమ్.రేవంత్, బి.మురళీ నాగ వెంకట కార్తీక్, పి.వి.చిన్మాన్, ఎస్.ఈశ్వర హితేష్ (ఎన్టీఆర్ జిల్లా), కె.వంశీ (శ్రీకాకుళం), మహిళల విభాగంలో ఏ.శ్రీ వైశాలి, పి.జాహ్నవి (ఎన్టీఆర్ జిల్లా), పి.లావణ్య, ఎమ్.భావన, ఎన్.అనూష, వి.కృష్ణా కీర్తన (కృష్ణాజిల్లా), ఎమ్.మోక్ష, ఎస్.గ్రీహిత (కడప)లు ఎంపికయ్యారు.

తుపాన్ బాధితులకు నిత్యవసరాలు

విశాలాంధ్ర – ఘంటసాల : మండల పరిధిలోని శ్రీకా కుళం గ్రామంలో మొంథా తుఫాన్ కారణంగా జెడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన 35 కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక కుటుంబానికి అందజేసిన 25 కేజీల బియ్యం 5 రకాల నిత్యవసర సరుకులు శుక్రవారం సాయంత్రం ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), సర్పంచ్ ముప్పానేని రవి ప్రసాద్ పంపిణీ చేశారు. వీఆర్ఓ గోపి, ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు కొండవీటి నాని, జిల్ల శ్రీనివాస్, గాదె రాంబాబు, స్వామి, పావులూరి పసి, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

4న ఐటీపీ ఇండియా ప్రాజెక్ట్ సపోర్ట్ ప్రోగ్రామ్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ: భారీ ఉద్గార పరిశ్రమ రంగాల డీకార్బనైజేషన్‌ను వేగవంతం చేయడానికి కాప్28లో ప్రారంభించబడిన ప్రపంచ బహుళ వాటా దారుల చొరవ అయిన ఇండస్ట్రియల్ ట్రాన్సిషన్ యాక్సిలరేటర్ ,, నవంబర్ 4, 2025న న్యూఢిల్లీలో జరిగే ఉన్నత స్థాయి కార్యక్రమంలో దాని ఇండియా ప్రాజెక్ట్ సపోర్ట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించి, ఇండియా ఇన్‌సైట్స్ బ్రీఫింగ్ అనే ప్రత్యేక నివేదికను విడుదల చేస్తుంది. ఈ సంవత్సరం ప్రారంభంలో బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సహకారంతో చేపట్టిన సన్నాహక పనిపై ఆధారపడి, ఐటీపీ ఇండియా ప్రాజెక్ట్ సపోర్ట్ ప్రోగ్రామ్ ప్రారంభించడం వెంటనే దాని అమలు ప్రారంభాన్ని సూచిస్తుంది. ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమ నాయకులు, ఆర్థిక సంస్థలు, పర్యావరణ వ్యవస్థ భాగస్వాములతో చురుకైన నిశ్చితార్థంతో తుది పెట్టుబడి నిర్ణయాలు వైపు వాణిజ్య-స్థాయికి దగ్గరగా ఉన్న ఉద్గారాలను శుభ్రపరిచే పారిశ్రామిక ప్రాజెక్టులను వేగంగా ట్రాక్ చేయడానికి కీలకమైన అడ్డంకులను పరిష్కరించే లక్ష్య పరిష్కారాలను అందించడంపై అమలు దశ దృష్టి పెడుతుంది.

ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్ 'కన్సంప్షన్ ఫండ్' ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని ప్రఖ్యాత ఫండ్ హౌస్‌లలో ఒకటైన ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్, 'ఎల్ఐసి ఎంఎఫ్ కన్సంప్షన్ ఫండ్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది కన్సంప్షన్ థీమ్‌ను అనుసరించే ఒక ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్. ఈ స్కీమ్ యొక్క న్యూ ఫండ్ ఆఫర్ అక్టోబర్ 31న ప్రారంభమై, నవంబర్ 14న ముగుస్తుంది. నిరంతర అమ్మకం, తిరిగి కొనుగోలు (రిపర్చేజ్) కోసం ఈ స్కీమ్ నవంబర్ 25న తిరిగి తెరవబడుతుంది. ఈ స్కీమ్‌కు ఫండ్ మేనేజర్లుగా సుమిత్ భట్నాగర్, కరణ్ దోషి వ్యవహరిస్తారు. దీనికి నిఫ్టీ ఇండియా కన్సంప్షన్ టోటల్ రిటర్న్ ఇండెక్స్ బెంచ్‌మార్క్‌గా ఉంటుంది. వినియోగం, వినియోగ సంబంధిత రంగాలు, అనుబంధ రంగాల్లో నిమగ్నమైన కంపెనీల ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీలతో కూడిన యాక్టివ్‌గా నిర్వహించబడే పోర్ట్‌ఫోలియో ద్వారా దీర్ఘకాలిక మూలధన వృద్ధిని అందించడం ఈ స్కీమ్ లక్ష్యమని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈవీలు భవిష్యత్తు ఇంధన ఆధారితాలు

– ఇన్నాస్ అధ్యక్షులు ప్రసన్న రామమూర్తి

విశాలాంధ్ర-పెనమలూరు : శిలాజ ఇంధన విని యోగాన్ని తగ్గించేందుకు ఈవీలు భవిష్యత్తు ఇంధన ఆధారితాలు అని ఇన్నాస్ అధ్యక్షులు ప్రసన్న రామ మూర్తి అన్నారు. విజయవాడ సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా, సిద్ధార్థ డీమ్డ్ టు బి యూని వర్సిటీ, పీవీపీ సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహిస్తున్న 2 రోజుల ఆటోమోటివ్ అండ్ ఈవి కాన్ఫరెన్స్ 2025 ను పివిపి సిద్ధార్థలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఇన్నాస్ (ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆన్ సిస్టమ్స్ ఇంజనీరింగ్) అధ్యక్షులు ప్రసన్న రామమూర్తి మాట్లాడుతూ, ఈవి లు భవిష్యత్తు అని, ఎందుకంటే అవి ఉద్గారాలను తగ్గించడానికి, శిలాజ ఇంధనాలపై ఆధారపడ టాన్ని తగ్గించడానికి, ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడాన్కి కీలకమైనవన్నారు. ఆటోమోటివ్ రంగం ఆర్థిక వృద్ధి, ఆవిష్కరణలు, జిడిపి మరియు ఉద్యోగ సృష్టికి సహాయపడు తుందని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు మరియు సరసమైన మోడళ్ల లభ్యత కారణంగా ఈవి మార్కెట్‌లో అపూర్వమైన వృద్ధి గమనించవచ్చున్నారు. విశిష్ట అతిథి ఎఫ్టానిక్స్ ఇండియా లిమిటెడ్ వ్యవస్థాపకులు డి.రామ కృష్ణ మాట్లాడుతూ, మౌలిక సదుపాయాలు, ఇంధనం, ఆరోగ్య సంరక్షణ మరియు సాంకేతికతకు పరిష్కారాలను రూపొందించడానికి మరియు అమలు చేయడానికి నైపుణ్యం కలిగిన ఇంజనీర్లు కీలకమని అన్నారు. వేగంగా మారుతున్న ప్రపంచంలో, సాంకేతిక పురోగతికి అనుగుణంగా మరియు పోటీని కొనసాగించడానికి నిరంతర నైపుణ్యాభివృద్ధి చాలా ముఖ్యమన్నారు. మరో విశిష్ట అతిథి, సిఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) పూర్వ ఛైర్మన్ జేవీఎస్ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ, ఆటోమోటివ్ మరియు ఈవి పరిశ్రమలకు గొప్ప భవిష్యత్తు ఉందని, యువ ఇంజనీర్లు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని భారతదేశాన్ని ఈ పరిశ్రమలో ప్రపంచ శక్తిగా మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షులు ఎం.రాజయ్య, ఉపాధ్యక్షుడు వి. నాగభూషణరావు, ఎస్ఏహెచ్ఈ వైస్ ఛాన్సలర్ డా.పి.వెంకటేశ్వరరావు, ప్రో-విసి డా.రత్న ప్రసాద్, పివిపి ఎస్ఐటి ప్రిన్సిపాల్ డా.కె.శివాజీ బాబు, హెచ్ఓడి లు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. డా.పి.అనుష, డా. ఎన్.విజయానంద్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

అవయవదానంతో నలుగురు జీవితాలలో క్రొత్త వెలుగును ప్రసాదించిన హరి విజయ్ కుమార్

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన సివిల్ ఇంజనీర్ గుడివాడ హరి విజయ్ కుమార్ (46 సం?లు) తండ్రి గుడివాడ పాండురంగారావు మంగళగి రిలో బ్యాంక్ పని నిమిత్తం రాగా ఆకస్మికంగా ఫిట్స్‌గా స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. విజయ్‌కుమార్ ఆరోగ్యపరిస్థితి చూసిన వైద్యులు తగిన పరీక్షలు చేసిన తరువాత తనకి బ్రెయిన్లో రక్తస్రావం వుందని తెలిసి చికిత్సను చేసినప్పటికీ వారి ఆరోగ్యపరిస్థితిలో ఎటువంటి మార్పు కనిపించలేదు. మెరుగైన వైద్య చికిత్సకోసం మణిపాల్ హాస్పిటల్ విజయవాడకు తరలించారు. వైద్యపరీక్షలు అనంతరం తనను బ్రెయిన్ డెడ్గా పరిగణించారు. భార్య యోగ విష్ణుప్రియ కుటుంబసభ్యుల అంగీకారం మేరకు ఆంధ్రప్రదేశ్ జీవన్ ధాన్ ఛైర్మన్ డా. కె. రాంబాబు, హాస్పిటల్ డైరెక్టర్ రామాంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో అవయవదానం జరిగింది. దీనిలో కాలేయం మరియు కిడ్నీ మణిపాల్ హాస్పిటల్ విజయవాడలోని అవసరమయిన వారికి ట్రాన్స్ ప్లాంటేషన్ నిర్వహించారు. మరొక కిడ్నీ విజయవాడ కామినేని హాస్పిటల్కు కార్నియా ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్ –విజయవాడకు తరలిం చారు. ఈ మంచి కార్యానికి ముందుకు వచ్చినందుకు దాత కుటుంబానికి మణిపాల్ హాస్పిటల్స్ కృతజ్ఞతలు తెలిపింది.

మహీంద్రా ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎస్‌యూవీల కోసం 'శాంసంగ్ వాలెట్'లో డిజిటల్ కార్ కీ సదుపాయం

విశాలాంధ్ర- విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, మహీంద్రా ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎస్‌యూవీల కోసం శాంసంగ్ వాలెట్ ద్వారా డిజిటల్ కార్ కీ సదుపాయాన్ని అందిస్తున్నట్లు ప్రకటించింది. దీని ద్వారా మరింత మంది కార్ల యజమానులు తమ గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించి తమ వాహనాలను అన్‌లాక్ చేయడానికి, లాక్ చేయడానికి, స్టార్ట్ చేయడానికి ఒక సజావైన మార్గాన్ని పొందవచ్చు. నేరుగా గెలాక్సీ పరికరాలలో (డివైసెస్‌లో) ఇమిడిపోయే (ఇంటిగ్రేటెడ్) శాంసంగ్ వాలెట్ 'డిజిటల్ కార్ కీ', భౌతికమైన కీ (ఫిజికల్ కీ) అవసరం లేకుండానే జత చేసిన వాహనాన్ని లాక్, అన్‌లాక్, స్టార్ట్ చేయడానికి వినియోగదారులను అనుమతిస్తుంది. అంతేకాకుండా, వినియోగదారులు తమ 'డిజిటల్ కార్ కీ'ని స్నేహితులు, కుటుంబ సభ్యులతో పరిమిత కాలానికి పంచుకోవచ్చు (షేర్ చేయవచ్చు), అవసరమైనప్పుడు యాక్సెస్‌ను నిర్వహించవచ్చు.

జాతీయ సమైక్యత దినోత్సవం

విశాలాంధ్ర-కూచిపూడి : విద్యార్థిని విద్యార్థులు సమాజంలో ఎలాంటి విచక్షత, కుల మత, తరతమ బేధాలు లేకుండా సమానమైన దృష్టితో జీవించటం తో పాటు అవినీతి నిరోధక రహిత సమాజంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని వి.ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రధానా చార్యులు డాక్టర్ ఎస్ మాధవి పేర్కొన్నారు. ఆ కళాశాలలో శుక్రవారం కంప్యూ టర్ సైన్స్, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విజిలెన్స్ మరియు జాతీయ సమైక్యత దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ ఎం. రజనీకాంత్, గ్రంథా లయాధి కారిడాక్టర్ శ్రీ శ్రీకాంత్, సందర్భంగా కంప్యూటర్ సైన్స్ అధ్యాపకు రాలు రఫియా అధ్యాపకులతో విద్యార్థులతో జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు.

జాతి ఐక్యతకు పటేల్ కృషి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విభిన్న మతాలు, ప్రాంతాలు, జాతుల వైవిధ్యం కలిగిన మనదేశాన్ని ఒకేతాటి మీదకు తీసుకువచ్చి, మొత్తం భారతజాతిని ఐక్యం చేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కి దక్కుతుందని హిందూ హై స్కూల్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. పటేల్ 150వ జయంతి సందర్భంగా కేబీఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం, పోలీసు శాఖ సంయుక్త నిర్వహణలో శుక్రవారం ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన నారాయణరావు మాట్లాడుతూ దృఢనిశ్చయం, పట్టుదలపి పోరాట పటిమ, దూరదృష్టి కలిగిన యోధుడిగా పట్లే ను అభివర్ణించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ పట్లే ని యువతరం ఆదర్శంగా తీసుకుని, దేశంకోసం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. టూటౌన్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్.కొండలరావు మాట్లాడుతూ బ్రిటీష్ వారి అత్యంత చాకచక్యంగా ఎదుర్కొన్న ఉక్కుమనిషి పటేల్ అని, జాతి ఐక్యత కోసం ఆయన చేసిన సేవల్ని యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు పాతబస్తీలోని ప్రధాన ప్రాంతాల మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్.సాంబశివరావు, డి.పవన్ కుమార్, పి.గౌతమీదేవి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర- విస్సన్నపేట : తిరువూరు డివిజన్ స్థాయిలో నరసాపురంలో నిర్వ హించిన షటిల్ బాడ్మింటన్ క్రీడల్లో తమ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యా ర్థులు జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు నరసాపురం జడ్పీ పాఠశాల హెచ్ఎం ఎస్.శోభాలత తెలిపారు. అండర్ 14, అండర్17 విభాగాల్లో ఈ ఎంపికలు జరిగాయని ఆమె వివరించారు. సీనియర్స్ విభాగంలో తమ బడికి చెందిన సిహెచ్. మున్నా, ఎన్.కుమార్‌బాబు, ఎం.శరణ్య, ఎన్.కృష్ణవేణి, జూనియర్స్ విభాగంలో వి.చందు, కె.నాగ విష్ణువర్ధన్, ఎం.లావణ్య, ఎస్.చంద్రిక జిల్లాస్థాయిలో ఎంపికయ్యారన్నారు. వీరంతా గన్నవరంలో నిర్వహించనున్న జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆమె వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి వ్యాయామోపాధ్యాయుడు ఎం.రమేష్‌ను ఆమె అభినందించారు.